STv SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/26/A3949

సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.

7036644111, 9490140565

సంపుటి: 1 | సంచిక: 133 | ఎడిటర్ : అలీ ముర్తుజా | శనివారం 28 నవంబర్ 2026 | ప్రచురణ : విజయవాడ | పేజీలు: 8 | వెల: రూ.5 |

నేడు విపక్షాల భేటీ



- డీలిమిటేషన్‌పై ఉదయం 11.30కి ఇండి కూటమి వ్యూహరచన
- ఎంపీలకు విప్ జారీ చేసిన కాంగ్రెస్

.. వివరాలు 4లో

ఒకే వర్గానికి పెద్దపీట!



- కొలీజియంలో ప్రతిభ, వైవిధ్యాన్ని విస్మరిస్తున్నారని ఆరోపణ
- జోక్యం కోరుతూ రాష్ట్రపతి ముర్ముకు మాజీ సీజేఐ గవాయ్ లేఖ

4

బెంగాల్ ప్రతిపక్ష నేత నియామకం రద్దు

- టీఎంసీ రెబల్ నేత రితబ్రతకు హైకోర్టు షాక్
- 10 రోజుల్లో తాజా ఉత్తర్వులివ్వాలని స్పీకర్‌కు ఆదేశం
- మమతా బెనర్జీ వర్గానికి భారీ ఊరట

4





మహిళా, డీలిమిటేషన్ బిల్లులకు కేబినెట్ ఓకే

చట్టసభల్లో 33 శాతం మహిళా కోటా, 50 శాతం సీట్ల పెంపు

ఈ నెల 30 నుంచి జరిగే ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశం

4



పెట్టుబడుల జాతర!

రూ.36 వేల కోట్ల ప్రాజెక్టులకు కేబినెట్ ఓకే



కియా రెండో ప్లాంట్.. 12 వేల కొలువులు

- రూ.13,667 కోట్లతో అదానీ ప్లాంట్
- అమరావతి భవనాలకు నిధుల వెల్లువ
- చిన్న పరిశ్రమల ఊరటకు కొత్త బిల్లు
- సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఊతం
- వేలాది రైతుల భూ సమస్యలకు చెక్



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించేలా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మూడు గంటల పాటు సాగిన కేబినెట్ భేటీలో 30కి పైగా ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ఆరు భారీ సంస్థల ద్వారా రూ.36 వేల కోట్ల పెట్టుబడులకు పచ్చజెండా ఊపిన ప్రభుత్వం.. పెనుకొండలో రూ.19 వేల కోట్లతో కియా రెండో ప్లాంట్ (12 వేల ఉద్యోగాలు), శ్రీకాకుళంలో అదానీ టైటానియం కాంప్లెక్స్ సహా పలు పరిశ్రమలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాజధాని అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు, గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల నిధులను కేటాయించింది. చిన్న పరిశ్రమల కోసం 'ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ బిల్లు2026'కు ఆమోదం తెలపడంతో పాటు సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఊతమిచ్చింది. - అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్):

2

బ్యాలెట్ పోరులోనూ కూటమికే జై!

- వైసీపీ 26 శాతానికే పరిమితం
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాం
- కుప్పం ఘటనపై వైసీపీ దుష్ప్రచారం తగదు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

2



టేకు పరిశోధనలో ఏపీ చారిత్రక విజయం

ఏకకాలంలో మూడు టేకు క్లోన్లకు ఐసీఎఫ్ఆర్ఈ ఆమోదం: పవన్ కల్యాణ్

2

రూ.7 కోట్లు ఎక్కడికి వెళ్లాయో తేల్చాలి



- రిమాండ్ రిపోర్టు, ఫిర్యాదుల్లో భారీ వైరుధ్యాలు
- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్

3

జనసేన కార్యాలయం కేంద్రంగా జరిగిన రూ.7 కోట్ల ఉద్యోగాల కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక అసలు సూత్రధారులు ఎవరు, వసూలు చేసిన రూ.7 కోట్లు ఎక్కడికి వెళ్లాయో తేల్చాలన్నారు

సీట్ల పెంపుతో అందరికీ మేలు

- దక్షిణాది వాటాకు ఎలాంటి కోత పడదు
- ఏపీలో లోక్‌సభ స్థానాలు 38కి పెరుగుతాయి
- మహిళా బిల్లును అడ్డుకుంటే ప్రజలు క్షమించరు
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

3



బిల్లుకు పవన్ మద్దతు

3

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

- ఈ నెల 30 నాటికి ఏర్పడే అవకాశం
- డిసెంబర్ 2కు వాయుగుండంగా బలపడే సూచన
- సముద్రంలోనే బలహీనపడొచ్చన్న ఏపీఎస్డీఎంఏ

3



ఆర్థిక కష్టాలకు కుటుంబం బలి!

- రైలు కిందపడి తల్లిదండ్రులు, కుమారుడి బలవన్మరణం
- ఆర్. వెంకంపేట రైల్వే గేటు వద్ద విషాదం
- బొబ్బిలికి చెందిన శ్రీను కుటుంబంగా గుర్తింపు
- మృతుల్లో లక్కిడాం గ్రామ సచివాలయ ఉద్యోగి

3



లక్ష్యాన్ని వ్యసనంగా మార్చుకోండి!

- మత్తు మహమ్మారిపై సమష్టిగా పోరాడాలి: చిరంజీవి
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యం
- ముగిసిన కిషన్ రెడ్డి 'నషా ముక్త్ భారత్' పాదయాత్ర

3

డిసెంబర్ 27న 'గండికోట రన్'



- వారసత్వ ప్రాచుర్యం, ఫిట్‌నెస్ లక్ష్యంగా నిర్వహణ
- 3, 5, 10 కి.మీ. విభాగాల్లో పరుగు పందేలు
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేశ్

2



టేకు పరిశోధనలో ఏపీ చారిత్రక విజయం

ఏకకాలంలో మూడు టేకు క్లోన్లకు ఐసీఎఫ్ఆర్ఈ ఆమోదం

దేశంలోనే తొలిసారి ఈ అరుదైన ఘనత

ఐదు దశాబ్దాల పరిశోధనకు జాతీయ గుర్తింపు

అటవీ శాఖను అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్) : టేకు వృక్షాభివృద్ధి రంగంలో ఏకకాలంలో మూడు మెరుగైన క్లోన్లను అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ చారిత్రక విజయం సాధించింది. బెంగళూరులోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ఉఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐసీఎఫ్ఆర్ఈఉఐడబ్ల్యూఎస్‌టీ)తో కలిసి సంయుక్తంగా రూపొందించిన ఈ మూడు టేకు క్లోన్లకు జాతీయ స్థాయిలో ఆమోదం లభించింది. ఐసీఎఫ్ఆర్ఈ వెరైటీ టెస్టింగ్ అండ్ రిలీజ్ విధానం కింద ఒకేసారి మూడు టేకు క్లోన్ల విడుదలకు అనుమతి దక్కడం దేశంలోనే తొలిసారి కావడం విశేషం. 1972లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పరిశోధనా ప్రస్థానంలో భాగంగా ఐదు దశాబ్దాలకు పైగా సాగిన నిరంతర శ్రమ, మొక్కల ఎంపిక, క్షేత్రస్థాయి పరీక్షలు, శాస్త్రీయ మదింపు ఫలితంగా 'ఏపీఎఫ్‌డీఉఐడబ్ల్యూఎస్‌టీఉటీజీఉ1', 'టీజీఉ2', 'టీజీఉ3' పేర్లతో ఈ మూడు క్లోన్లు రూపుదిద్దుకున్నాయి. వీటిలో 'టీజీఉ1' క్లోన్‌ను రాష్ట్రంలోని నర్సీపట్నం అటవీ ప్రాంత పరిధిలోని గుడిమర్రిపాకలలో అభివృద్ధి చేశారు. రాష్ట్ర అటవీ పరిశోధన రంగ చరిత్రలో ఈ గుర్తింపు ఒక మైలురాయిగా నిలవనుంది.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందన

ఈ అరుదైన ఘనతపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాల నిరంతర పరిశోధనకు జాతీయ గుర్తింపు లభించడం అభినందనీయమని పేర్కొంటూ అటవీ శాఖ పరిశోధనా విభాగం, పీసీసీఎఫ్, పరిశోధకులు, క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు ఐసీఎఫ్ఆర్ఈఉఐడబ్ల్యూఎస్‌టీ శాస్త్రవేత్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మెరుగైన టేకు క్లోన్లు భవిష్యత్తులో కలప ఉత్పాదకత పెంపునకు, రైతులు, కలప సాగుదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. అటవీ సంపద పరిరక్షణతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో అటవీ వనరుల అభివృద్ధి, స్థిరమైన అటవీ నిర్వహణకు ఈ పరిశోధనలు తోడ్పడతాయని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో దక్కిన ఈ గుర్తింపు భవిష్యత్ పరిశోధనలు, ఆవిష్కరణలకు స్ఫూర్తినిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

నేడు రాజమహేంద్ర వరానికి సీఎం

జిల్లా కోర్టు 222 ఏళ్ల వేడుకలకు హాజరు

బార్ అసోసియేషన్ 131 ఏళ్ల ఉత్సవాల్లో భాగస్వామ్యం

ఉదయం 10.30కి మంజీరా హోటల్‌లో కార్యక్రమం

అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. రాజమహేంద్రవరంలో జరిగే జిల్లా కోర్టు 222 ఏళ్లు, బార్ అసోసియేషన్ 131 ఏళ్ల వేడుకల్లో ఆయన పాల్గొంటారు. పర్యటనలో భాగంగా సీఎం ఉదయం 9.30 గంటలకు అమరావతిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 10 గంటలకు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీకి చేరుకుంటారు. అక్కడి నుంచి 10.15 గంటలకు మంజీరా సరోవర్ ప్రీమియర్ హోటల్‌కు వెళ్తారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.05 గంటల వరకు అక్కడ నిర్వహించే జిల్లా కోర్టు, బార్ అసోసియేషన్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన అనంతరం మధ్యాహ్నం 1.45 గంటలకు తిరిగి అమరావతి క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

టీటీడీ ప్రత్యేక అధికారిగా అర్జా శ్రీకాంత్

ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల ఆలయాల పర్యవేక్షణ బాధ్యతలు

ప్రతి 15 రోజులకోసారి తనిఖీలు, టీటీడీకి సమగ్ర నివేదిక

ఢిల్లీ, జమ్మూ, రిషికేశ్, కురుక్షేత్ర ఆలయాల అభివృద్ధిపై దృష్టి

న్యూఢిల్లీ, నవంబర్ 27 (సమయం న్యూస్): న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ స్పెషల్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌ను ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. న్యూఢిల్లీ, కురుక్షేత్ర, రిషికేశ్, జమ్మూలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల పరిపాలన, భక్తుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ఆయన పర్యవేక్షించనున్నారు. వీటితో పాటు అస్సాం, ఉత్తరప్రదేశ్, త్రిపుర రాష్ట్రాల్లో టీటీడీ సంబంధిత వ్యవహారాలను సమన్వయం చేస్తారు. తన బాధ్యతల్లో భాగంగా అర్జా శ్రీకాంత్ ప్రతి 15 రోజులకోసారి ఆలయాలను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, సమస్యలను గుర్తించి దిద్దుబాటు చర్యలపై సిబ్బందికి మార్గదర్శకత్వం వహిస్తారు. అనంతరం ప్రతి పక్షం రోజులకోసారి టీటీడీ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక సమర్పిస్తారు. ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం నిత్య కైంకర్యాలు, సేవలు, ఉత్సవాలు, తాజా పూల సరఫరా, సకాలంలో ప్రసాద వితరణ జరిగేలా చూస్తారు. శ్రీవారి సేవకుల సహకారంతో సులభతర దర్శనం, క్యూలైన్లు, పారిశుద్ధ్యం, తాగునీరు, భద్రతా ప్రమాణాలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలను పర్యవేక్షిస్తారు.

అలాగే పరిశుభ్రమైన అన్నదానం, ధర్మ ప్రచార కార్యక్రమాలు, ఆర్థికఉఈఆర్‌పీ నిబంధనల అమలు, హుండీ పర్యవేక్షణ, ఆలయ ఆస్తుల రక్షణ, మరమ్మతులపై దృష్టి సారిస్తారు. టెండర్లు, ఉత్సవ ప్రతిపాదనలను కనీసం మూడు నెలల ముందుగానే పూర్తి చేసే బాధ్యతను నిర్వర్తిస్తారు. క్షేత్రస్థాయి తనిఖీలు, రాష్ట్రాల మధ్య సమన్వయంతో ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లోని టీటీడీ ఆలయాల్లో పరిపాలనా ప్రమాణాలను మెరుగుపరిచి, భక్తులకు అత్యుత్తమ దర్శన అనుభూతిని అందించడమే లక్ష్యంగా ఈ నియామకం జరిగింది.

పెట్టుబడుల జాతర!

- రూ.36 వేల కోట్ల ప్రాజెక్టులకు కేబినెట్ ఓకే
- కియా రెండో ప్లాంట్.. 12 వేల కొలువులు
- రూ.13,667 కోట్లతో అదానీ ప్లాంట్
- అమరావతి భవనాలకు నిధుల వెల్లువ
- చిన్న పరిశ్రమల ఊరటకు కొత్త బిల్లు
- సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఊతం
- వేలాది రైతుల భూ సమస్యలకు చెక్



అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ భేటీలో 30కి పైగా ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. భారీ పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి కల్పన, రాజధాని అమరావతి నిర్మాణాల వేగవంతం, పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు, రైతుల భూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసింది.

రూ.36 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్

సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న ఆరు సంస్థల రూ.36 వేల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో రూ.19 వేల కోట్లతో కియా ఇండియా రెండో కార్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కియా, దాని అనుబంధ సంస్థల ద్వారా దాదాపు 12 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో రూ.13,667 కోట్లతో అదానీ ఇంటిగ్రేటెడ్ టైటానియం కాంప్లెక్స్ (765 మందికి ఉపాధి), అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో రూ.1,800 కోట్లతో సెయింట్ గోబెన్ గ్లాస్ తయారీ ప్లాంట్ (150 ఉద్యోగాలు), రూ.1,047 కోట్లతో ఏటీసీ టైర్ల పరిశ్రమ విస్తరణకు అనుమతించింది. చిత్తూరు జిల్లాలో రూ.266 కోట్లతో ఈస్ట్‌మన్ ఎక్స్‌పోర్ట్స్ గార్మెంట్ ప్లాంట్ (3,103 ఉద్యోగాలు), రూ.228 కోట్లతో న్యూట్రిక్రీమ్స్ ఐస్‌క్రీమ్ తయారీ యూనిట్ (251 ఉద్యోగాలు) ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

ఎంఎస్ఎంఈలకు ఊరట.. కొత్త పారిశ్రామిక పార్కులు

చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటులో అనుమతుల జాప్యానికి చెక్ పెట్టేలా 'ఏపీ ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ బిల్లుఉ2026'కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చిత్తూరు జిల్లా విజయపురం మండలం కోసలనగరం ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి రూ.1,500 కోట్ల బ్రిడ్జి లోన్, శ్రీకాకుళం జిల్లా మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ కెమికల్ పార్కు ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. విశాఖ జిల్లా పెందుర్తిలో ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ హబ్ అభివృద్ధి కోసం అవంతి వేర్‌హౌసింగ్ సంస్థకు అదనంగా 30 ఎకరాలు, శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షిలో డిఫెన్స్ ఏరోస్పేస్ కేంద్రం ఏర్పాటుకు ఫ్లయింగ్ వెడ్జ్ సంస్థకు 86 ఎకరాల భూమి కేటాయించేందుకు ఆమోదం తెలిపింది.

విద్యుత్ ప్రాజెక్టులకు ఊతం..

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని పెంచేలా కడప జిల్లా మైలవరం మండలంలో 1,000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుకు 1,127 ఎకరాలను 33 ఏళ్ల లీజుకు కేటాయించింది. నంద్యాల జిల్లాలో 210 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టును ఎకోరెన్ సంస్థ నుంచి జెంటారి రెన్యూవబుల్స్‌కు బదిలీ చేసేందుకు అనుమతించింది. ప్రకాశం జిల్లా పొలవరంలో రోజుకు 12 టన్నుల సామర్థ్యంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్, అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలో 119 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టుకు 31.46 ఎకరాల భూమి కేటాయింపునకు ఆమోదం తెలిపింది. విద్యుత్ అవసరాల కోసం కోల్ ఇండియాతో జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ఏపీజెన్‌కోకు అనుమతి ఇచ్చింది. మరోవైపు వేలాది మంది రైతులకు ఊరటనిస్తూ అనంతపురం జిల్లాలో 4,352 మంది పట్టాదారులకు చెందిన 9,917 ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రైల్వేకోడూరు మండలంలో 5,324 మంది రైతులకు సంబంధించిన 10,192 ఎకరాల్లో వెబ్‌ల్యాండ్ రికార్డుల సవరణతో పాటు అతుకుబడి పట్టాలను జిరాయితీ పట్టాలుగా మార్చే ప్రతిపాదనకూ ఆమోదం తెలిపింది.

అమరావతి నిర్మాణాలకు భారీ కేటాయింపులు

రాజధాని అమరావతి పనులకు కేబినెట్ భారీగా నిధులు కేటాయించింది. సమీకృత సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాల నిర్మాణ వ్యయాన్ని గతంలో ఉన్న రూ.4,688 కోట్ల నుంచి రూ.6,641 కోట్లకు పెంచుతూ సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ భవన నిర్మాణ పనులకు రూ.380 కోట్ల కాంట్రాక్టు, హైకోర్టు భవనంలో విద్యుత్, లిఫ్టులు, ఫైర్ సేఫ్టీ పనులకు రూ.432 కోట్ల ప్రతిపాదనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1,215 కోట్లు, శాఖమూరులో అమరావతి సంగమం నిర్మాణానికి రూ.626 కోట్లు మంజూరు చేసింది. గ్రీన్ వర్క్స్ ప్యాకేజీఉ2 కింద రూ.180.68 కోట్లతో వాగులు, కాలువల అభివృద్ధి, పార్కులు, అమరావతి మెమోరియల్ పార్కు పనులు చేపట్టనున్నారు. పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గవర్నెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకూ ప్రణాళికలు సిద్ధం చేశారు.

బ్యాలెట్ పోరులోనూ కూటమికే జై!

- పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ 26 శాతానికే పరిమితం
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాం
- కుప్పం ఘటనపై వైసీపీ దుష్ప్రచారం తగదు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కూటమికి ప్రజలు మద్దతు తెలపడం ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయకత్వం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నాయకత్వం, యువనేత నారా లోకేశ్ ఆలోచనా విధానంపై ప్రజలు విశ్వాసం ఉంచారని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల మాదిరిగానే గ్రామీణ ప్రాంతాల్లోనూ కూటమికి విశేష ఆదరణ లభించిందన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీని ప్రజలు 26 శాతం సీట్లకే పరిమితం చేశారని, గ్రామీణ ఓటర్లలో ఆ పార్టీకి ఆదరణ తగ్గుతోందని ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు, విజేతలకు అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల్లో ఈవీఎంలపై వైసీపీ నేతలు అనేక ఆరోపణలు చేశారని, ఇప్పుడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కూటమికే పట్టం కట్టారని పల్లా గుర్తుచేశారు. పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్, ఈవీఎం.. ఏ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించినా ప్రజాతీర్పు కూటమికి అనుకూలంగానే ఉందన్నారు. ఎన్నికల విధానంపై ఆరోపణలు మానుకుని ప్రజల తీర్పును గౌరవించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించే ప్రజలు ఓట్లు వేశారని చెప్పారు.

ప్రజాస్వామ్యబద్ధంగా పోలింగ్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో దౌర్జన్యాలు, బెదిరింపులు, దాడులు, బలవంతపు ఏకగ్రీవాలు చోటుచేసుకున్నాయని పల్లా విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించిందన్నారు. అభ్యర్థుల ఎంపికలో విద్యార్హతలు, సామాజిక న్యాయం, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నామని, ప్రజలు కూడా అన్ని అంశాలను పరిశీలించే ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. కుప్పం మండలం వానగుట్టపల్లిలో వైసీపీ నేతల దాష్టీకానికి మృతి చెందిన రాజేంద్రన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని, ఆయనకు పార్టీ సభ్యత్వం కూడా ఉందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వైసీపీ కార్యకర్త మృతి చెందినట్లు తప్పుడు ప్రచారం చేస్తూ టీడీపీ నాయకులపై నిందలు వేయడం సరికాదని మండిపడ్డారు.

డిసెంబర్ 27న 'గండికోట రన్'

- డిసెంబర్ 27న 'గండికోట రన్'
- వారసత్వ ప్రాచుర్యం, ఫిట్‌నెస్ లక్ష్యంగా నిర్వహణ
- 3, 5, 10 కి.మీ. విభాగాల్లో పరుగు పందేలు
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేశ్



అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): గండికోట వారసత్వ సంపదకు విస్తృత ప్రాచుర్యం కల్పించడం, ప్రజల్లో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించే లక్ష్యంతో డిసెంబర్ 27 (ఆదివారం)న 'గండికోట రన్ఉ2026' నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్, కార్యదర్శి ఆమ్రపాలి కాటతో కలిసి ఆయన ఈ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ (ఏఎస్ఏ), 'గో హెరిటేజ్ రన్స్' సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్సార్ కడప జిల్లా గండికోటలో ఈ పరుగు పందేలు నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రారంభకుల కోసం 3 కి.మీ. ఫన్ రన్, ఔత్సాహికులు, అనుభవజ్ఞులైన క్రీడాకారుల కోసం 5 కి.మీ., 10 కి.మీ. విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఇందులో సుమారు 1,000 మంది క్రీడాకారులు పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. చారిత్రక కోట, పెన్నా నది లోయ అందాల నడుమ సాగే ఈ పరుగు.. క్రీడాకారులకు గండికోట చరిత్ర, సంస్కృతిని చేరువ చేస్తుందన్నారు. తద్వారా బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు స్థానిక హోమ్‌స్టేలు, ఆహార విక్రేతలు, గైడ్‌లు, చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

డిసెంబర్ 27 తెల్లవారుజామున పరుగు ప్రారంభం కానున్నందున, క్రీడాకారులు ఒక రోజు ముందుగానే (డిసెంబర్ 26 శనివారం) గండికోటకు చేరుకుని తమ బిబ్‌లను స్వీకరించాలని నిర్వాహకులు సూచించారు. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి గండికోట అందాలను వీక్షిస్తూ ఆహ్లాదకరమైన వీకెండ్ గడిపే అవకాశం లభిస్తుందన్నారు.

రన్నర్లు, ఫిట్‌నెస్ ప్రియులు, విద్యార్థులు, చరిత్ర అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మంత్రి, నిర్వాహకులు కోరారు. ఆసక్తి గలవారు ఎఎఎఖఝఝశీ.శీతీస్త్ర లేదా ఎఎఎ.అటఅఅంష్ట్ర.ఎశీఎ వెబ్‌సైట్ల ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ ఈడీ శేషగిరిరావు, ఎస్ఈ ఈశ్వరయ్య, నిమాస్ డైరెక్టర్ కల్నల్ రణవీర్ సింగ్ జమ్వాల్, సీనియర్ పారామోటార్ ఇన్‌స్ట్రక్టర్ దీన్ దయాళ్ యాదవ్, ఏటీఓఏఐ సదరన్ చాప్టర్ ఛైర్మన్ శేఖర్ బాబు బాచినేపల్లి, ఎవరెస్ట్ అధిరోహకులు మాలావత్ పూర్ణ, షేక్ హిమాంషా పాల్గొన్నారు.

50 శాతం సీట్ల పెంపుతో అందరికీ మేలు

- దక్షిణాది వాటాకు ఎలాంటి కోత పడదు
- ఏపీలో లోక్‌సభ స్థానాలు 38కి పెరుగుతాయి
- మహిళా బిల్లును అడ్డుకుంటే ప్రజలు క్షమించరు
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



న్యూఢిల్లీ/అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్) : లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచే కేంద్ర ప్రతిపాదన చారిత్రక నిర్ణయమని, దీనివల్ల దేశంలోని ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని, 50 శాతం సమాన పెంపుతో అందరికీ మేలు జరుగుతుందని తెలిపారు. ఈ విధానంతో దక్షిణాది లోక్‌సభ స్థానాలు 129 నుంచి 195కు పెరుగుతాయని, 23.76 శాతం వాటాలో ఎలాంటి మార్పు ఉండదని చంద్రబాబు వివరించారు. ఏపీలో 25గా ఉన్న సీట్లు 38కి (4.6 శాతం వాటా), కర్ణాటకలో 28 నుంచి 42కి (5.16 శాతం వాటా) చేరుతాయన్నారు. 1971తో పోలిస్తే నియోజకవర్గాల్లో జనాభా భారీగా పెరిగిందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

మహిళా బిల్లుపై రాజకీయాలు తగవు

చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం మహిళలు 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు తొలిసారి ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఇప్పుడు డీలిమిటేషన్‌తో కలిసి చారిత్రక అవకాశంగా ముందుకొచ్చిందని చంద్రబాబు అన్నారు. ఏపీలో స్థానిక సంస్థల్లో 50 శాతానికి పైగా సీట్లు, 10 మంది మేయర్లలో 8 స్థానాలను మహిళలకే ఇచ్చామని గుర్తుచేశారు. ప్రత్యామ్నాయ పరిష్కారం చూపకుండా బిల్లును అడ్డుకుంటున్న విపక్షాల వైఖరిని తప్పుబట్టిన ఆయన.. రాజకీయాలు చేసి మహిళా బిల్లును ఓడిస్తే ప్రజలు, మహిళలు క్షమించరని హెచ్చరించారు. ఒకవేళ ఓడించినా మహిళా కోటా సాధించే వరకు ఎన్డీయే ప్రయత్నాలు ఆగవని స్పష్టం చేశారు.

రుషికొండ ప్యాలెస్ ప్రజల సందర్శనకు..

అంతకుముందు అమరావతిలో కేబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సీఎం పలు కీలక అంశాలపై చర్చించారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఆహ్వానం మేరకు ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిపిన ఆయన.. ఈ నెల 29 నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీలంతా ఢిల్లీలో అందుబాటులో ఉండాలని సూచించారు. గత ప్రభుత్వ దుబారా ప్రజలకు తెలియాలంటే విశాఖ రుషికొండ ప్యాలెస్‌ను సందర్శనకు అందుబాటులో ఉంచాలని పవన్ కల్యాణ్ సూచించగా, వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

అమరావతిపై 'గొడ్డలి పార్టీ' విషప్రచారం చేస్తూ ప్రపంచబ్యాంకు, ఏడీబీకి ఫిర్యాదులు చేస్తోందని మండిపడిన చంద్రబాబు.. రైతుల పోరాటానికి గుర్తుగా స్మారక నిర్మాణం చేపట్టాలన్న లోకేశ్ సూచనకు అంగీకరించారు. డిసెంబర్ 1న ప్రత్యేక మిషన్, సీఈవోతో హార్టికల్చర్ హబ్ ప్రారంభం, ఏప్రిల్ 1 నుంచి పెట్టుబడుల రక్షణ చట్టం అమలు, పన్నుల వసూళ్లలో ఆర్థిక శాఖ ఏఐ సాఫ్ట్‌వేర్ వినియోగంపై దిశానిర్దేశం చేశారు. రాజమహేంద్రవరం కోర్టు 222 ఏళ్లు, బార్ అసోసియేషన్ 131 ఏళ్ల రాష్ట్ర ఉత్సవంలో పాల్గొనే సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ప్రభుత్వం తరఫున విందు ఇస్తున్నట్లు వెల్లడించారు.

డీలిమిటేషన్ బిల్లుకు పవన్ మద్దతు

దక్షిణాది వాటాకు భద్రత సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనం

33 శాతం కోటాతో మహిళలకు మరింత సాధికారత

విభేదాలు వీడి మద్దతివ్వాలని పార్టీలకు విజ్ఞప్తి



అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): నవంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నియోజకవర్గాల పునర్విభజన సంస్కరణల బిల్లుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చొరవతో ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేసే కీలక సంస్కరణలను ఎన్డీయే ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని ఆయన కొనియాడారు. అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచుతూనే, 2051 వరకు ప్రస్తుత దామాషా ప్రాతినిధ్యాన్ని యథాతథంగా కొనసాగించాలని ప్రతిపాదించడం అభినందనీయమని పవన్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయాలను గుర్తిస్తూనే, పార్లమెంటులో వాటి వాటాకు భద్రత కల్పించడం సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనమని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదన చట్టసభల్లో, నిర్ణయాత్మక ప్రక్రియల్లో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడి గళం వినిపించినప్పుడే, ప్రతి ప్రాంతానికి సరైన ప్రాతినిధ్యం దక్కినప్పుడే బలమైన ప్రజాస్వామ్యం నిర్మితమవుతుందని స్పష్టం చేశారు. ఈ కీలక జాతీయ సంస్కరణకు జనసేన పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ప్రకటించిన పవన్ కల్యాణ్.. ప్రజాస్వామ్య విస్తృత ప్రయోజనాల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు విభేదాలకు అతీతంగా ముందుకు వచ్చి బిల్లుకు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు.

లక్ష్యాన్ని వ్యసనంగా మార్చుకోండి!

మత్తు మహమ్మారిపై సమష్టిగా పోరాడాలి: చిరంజీవి

హైదరాబాద్, నవంబర్ 27 (సమయం న్యూస్) : కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్' పాదయాత్ర ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువత భవిష్యత్తును, కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న మత్తుపదార్థాల మహమ్మారిపై అంతా సమష్టిగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాల వైపు కన్నెత్తి చూడొద్దని, జీవిత లక్ష్యాన్ని వ్యసనంగా మార్చుకుని కష్టపడితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని సూచించారు. కొందరు మనకు తెలియకుండానే వ్యసనాలకు బానిసలను చేస్తారని, అటువంటి వారిని దూరం పెడుతూ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని చిరంజీవి హితవు పలికారు. ఎవరైనా స్నేహితులు మత్తుకు బానిసలైతే వారిని ద్వేషించకుండా స్నేహభావం చూపాలని, మంచి మాటలతో ఆ ఊబి నుంచి బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించాలని కోరారు. మత్తు రక్కసిని తరిమికొట్టడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశం నిర్మించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చిరంజీవి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు హైదరాబాద్ యువతలో చైతన్యం నింపేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన ఈ పాదయాత్ర ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఇంతటి మంచి ప్రయత్నంలో భాగస్వామి కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు.



రూ.7 కోట్లు ఎక్కడికి వెళ్లాయో తేల్చాలి

రిమాండ్ రిపోర్టు, ఫిర్యాదుల్లో భారీ వైరుధ్యాలు

ఫణి ప్రసాద్ పాత్ర, కైరం ఖాతాలపై దర్యాప్తు అవసరం

వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్

ఉద్యోగాల స్కాంపై సీబీఐ విచారణకు డిమాండ్



తాడేపల్లి, నవంబర్ 27 (సమయం న్యూస్) : జనసేన కార్యాలయం కేంద్రంగా జరిగిన రూ.7 కోట్ల ఉద్యోగాల కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక అసలు సూత్రధారులు ఎవరు, వసూలు చేసిన రూ.7 కోట్లు ఎక్కడికి వెళ్లాయో తేల్చాలన్నారు. శుక్రవారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుంభకోణానికి సంబంధించిన రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. రుక్మిణి కోటా ఇచ్చిన ఫిర్యాదులకు, నిమ్మకాయల పెద్దిరాజు అరెస్టుకు ఆధారమైన ఎఫ్ఐఆర్‌కు పొంతన లేదని నాగార్జున యాదవ్ ఆరోపించారు. నవంబర్ 11న నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌లను పక్కనపెట్టి, నవంబర్ 17 నాటి ఎఫ్ఐఆర్ ఆధారంగానే విచారణ జరపడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ధరణి కృష్ణ 2025 నుంచే పరిచయమని రిమాండ్ రిపోర్టులో ఉండగా, 2026 జూన్ నుంచి పనిచేస్తున్నట్లు రుక్మిణి కోటా ఫిర్యాదులో పేర్కొనడంలోని వైరుధ్యానికి సమాధానం చెప్పాలన్నారు. 2025లోనే ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో వసూళ్లు మొదలైతే ఇన్నాళ్లూ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. నకిలీ నియామక పత్రాలపై బాధితులు జూలై 2026లోనే దేవాదాయ శాఖ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారని రిమాండ్ రిపోర్టు చెబుతుంటే, తమ వద్దకు ఎవరూ రాలేదని కమిషనర్ అంటున్నారని, ఇందులో ఏది నిజమో తేల్చాలని కోరారు. అప్పుడే కుంభకోణం వెలుగులోకి వస్తే దేవాదాయ శాఖ విజిలెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని నిలదీశారు. 40 మందికి పైగా బాధితులు రుక్మిణి కోటా సంస్థ కార్యాలయానికి వెళ్లి డబ్బులు అడిగినా యాజమాన్యానికి తెలియదనడం నమ్మశక్యంగా లేదన్నారు. సెప్టెంబర్ 16న బాధితులకు డబ్బులు తిరిగి చెల్లించినట్లు బ్యాంకు రసీదులు పంపారన్న ఆరోపణలపై రుక్మిణి కోటా మీడియా ముందుకు వచ్చి రూ.7 కోట్ల లెక్క తేల్చాలన్నారు.

ఫణి ప్రసాద్ పాత్రపై సమగ్ర విచారణ జరగాలి

పవన్ కల్యాణ్ కోఆర్డినేషన్ టీమ్‌లో పనిచేస్తున్న ఫణి ప్రసాద్ పాత్రపై సమగ్ర విచారణ జరపాలని నాగార్జున యాదవ్ డిమాండ్ చేశారు. ధరణి కృష్ణ కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలు, ఫోన్లపై చర్యలు తీసుకుంటున్న పోలీసులు కైరం సంస్థ ఖాతాలను ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. రుక్మిణి కోటా, ధరణి కృష్ణ మధ్య ఆర్థిక లావాదేవీలపై ఫైనాన్షియల్ ఆడిట్ నిర్వహించడంతో పాటు జనసేన కార్యాలయం, కైరం సంస్థ సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకుని విచారించాలని కోరారు. ఈ కుంభకోణంలోని మనీ లాండరింగ్ కోణంపై ఈడీ కూడా దృష్టి సారించాలన్నారు. ధరణి కృష్ణను మాత్రమే నిందితురాలిగా చూపి, తెరవెనుక ఉన్న పెద్ద తలకాయలను కాపాడే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మరని నాగార్జున యాదవ్ అన్నారు. తనపై, తన కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు, బెదిరింపులకు దిగుతున్న జనసేన నేతలు రూ.7 కోట్ల వసూళ్లపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై పవన్ కల్యాణ్ మౌనం వీడాలని, నిరుద్యోగుల ఆశలను సొమ్ము చేసుకున్న వారిపై, దీని వెనుకున్న రాజకీయ పలుకుబడిపై నిష్పక్షపాత విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ముగిసిన హెచ్ఆర్‌సీ క్యాంపు కోర్టులు

విజయవాడ, రాజమండ్రి, గుంటూరులో నిర్వహణ

864 కేసుల విచారణ.. 474 కేసుల్లో తుది ఉత్తర్వులు

కర్నూలు బెంచ్‌లో 259 కేసులకు పరిష్కారం

కర్నూలు/గుంటూరు, నవంబర్ 27 (సమయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్‌సీ) ఆధ్వర్యంలో ఈ నెల 10న ప్రారంభమైన క్యాంపు కోర్టు కార్యకలాపాలు శుక్రవారంతో విజయవంతంగా ముగిశాయి. కమిషన్ ప్రక్రియ నిబంధనావళిఉ2013లోని 5వ నిబంధన ప్రకారం చైర్‌పర్సన్ జస్టిస్ ఎం. సత్యనారాయణమూర్తి నేతృత్వంలో ఈ నెల రెండో వారంలో విజయవాడ, మూడో వారంలో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో, 23 నుంచి 27 వరకు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో క్యాంపు కోర్టులు నిర్వహించారు. వీటిలో ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి (భీమవరం), రాజమహేంద్రవరం, కాకినాడ, కోనసీమ, పోలవరం, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు చెందిన కేసులను విచారించారు. ఈ క్యాంపు కోర్టుల్లో మొత్తం 864 కేసులను లిస్ట్ చేయగా, 474 కేసుల్లో అక్కడికక్కడే తుది ఉత్తర్వులు వెలువరించారు. మిగిలిన 390 కేసులను తదుపరి విచారణకు వాయిదా వేస్తూ సంబంధిత ఫిర్యాదుదారులు, ప్రతివాదులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కొత్తగా 78 కేసులు నమోదవగా వాటినీ విచారించారు. మరో 200 మంది వరకు అర్జీదారులు నూతన ఫిర్యాదుల కోసం హాజరుకాగా, 2013 నిబంధనల ప్రకారం దాఖలు చేయాల్సిన విధివిధానాలను వారికి వివరించారు. దీంతో తదుపరి క్యాంపు కోర్టుల్లో మరిన్ని పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని కమిషన్ వర్గాలు తెలిపాయి. మరోవైపు క్యాంపు కోర్టులు జరిగిన రోజుల్లోనే కర్నూలులోని హెచ్ఆర్‌సీ ప్రధాన కార్యాలయంలోనూ బెంచ్ కార్యకలాపాలు సజావుగా సాగాయి. కమిషన్ సభ్యులు ఎన్. శ్రీనివాసరావు, జే.వీ. మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో 19 కొత్త ఫిర్యాదులతో సహా మొత్తం 514 కేసులను లిస్ట్ చేసి విచారించారు. వీటిలో 259 కేసుల్లో తుది ఉత్తర్వులు జారీ చేసి, 255 కేసులను తదుపరి వాయిదాలకు వేశారు. హెడ్ క్వార్టర్స్ నోడల్ అధికారి బొగ్గరం తారక నరసింహ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

ఈ నెల 30 నాటికి ఏర్పడే అవకాశం

డిసెంబర్ 2కు వాయుగుండంగా బలపడే సూచన

సముద్రంలోనే బలహీనపడొచ్చన్న ఏపీఎస్డీఎంఏ

అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. దక్షిణ అండమాన్ సముద్ర పరిసరాల్లో ఏర్పడే ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఈ నెల 30 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) శుక్రవారం వెల్లడించింది. ఇది డిసెంబర్ 2 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే సూచనలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అనంతరం పశ్చిమఉవాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు లేదా శ్రీలంక తీరాల వైపు ప్రయాణించే అవకాశం ఉందని తెలిపారు. అయితే వివిధ వాతావరణ మోడళ్ల ప్రకారం ఈ వాయుగుండం సముద్రంలోనే బలహీనపడే సూచనలు ఉన్నాయని ఏపీఎస్డీఎంఏ వివరించింది. బంగాళాఖాతంలో వరుస వాతావరణ మార్పుల నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనించాలని అధికారులు సూచించారు.

ఆర్థిక కష్టాలకు కుటుంబం బలి!

రైలు కిందపడి తల్లిదండ్రులు, కుమారుడి బలవన్మరణం

ఆర్. వెంకంపేట రైల్వే గేటు వద్ద విషాదం

బొబ్బిలికి చెందిన శ్రీను కుటుంబంగా గుర్తింపు

మృతుల్లో లక్కిడాం గ్రామ సచివాలయ ఉద్యోగి



సీతానగరం, నవంబర్ 27 (సమయం న్యూస్) : ఆర్థిక ఇబ్బందులు ఓ కుటుంబాన్ని బలితీసుకున్నాయి. చుట్టుముట్టిన కష్టాలను తట్టుకోలేక తల్లిదండ్రులు, కుమారుడు రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడిన హృదయ విదారక ఘటన పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణానికి చెందిన చల్లపల్లి శ్రీను, సింహాచలం దంపతులకు రాజేశ్ అనే కుమారుడు ఉన్నారు. రాజేశ్ గంట్యాడ మండలం లక్కిడాం గ్రామ సచివాలయంలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా వీరి కుటుంబాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతుండటంతో ముగ్గురూ తీవ్ర మనస్తాపానికి, మానసిక కుంగుబాటుకు లోనయ్యారు. సమస్యల నుంచి బయటపడే మార్గం కానరాక బొబ్బిలి నుంచి సీతానగరం మండలం ఆర్. వెంకంపేట రైల్వే గేటు సమీపానికి చేరుకున్నారు. అక్కడ ముగ్గురూ కలిసి రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విగతజీవులుగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతులను బొబ్బిలికి చెందిన చల్లపల్లి శ్రీను కుటుంబంగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ తీవ్ర నిర్ణయానికి దారితీసిన ఆర్థిక ఇబ్బందులేంటి? దీని వెనుక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఏపీ వైద్య సేవలపై కేంద్ర బృందాల ప్రశంస

18 ఏళ్లు పైబడిన వారికీ ఎన్‌సీడీ పరీక్షలు అభినందనీయం

అల్లూరి, పశ్చిమగోదావరిలో 23 ఆసుపత్రుల పరిశీలన

ఖాళీల భర్తీ, సమగ్ర శిక్షణ ప్రణాళికకు సూచనలు

మంగళగిరి, నవంబర్ 27 (సమయం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించి, సమస్యలు పరిష్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని కేంద్ర వైద్య బృందాలు ప్రశంసించాయి. కేంద్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ దీపక్ సోనీ, జాతీయ ఆరోగ్య వ్యవస్థల వనరుల కేంద్రం సలహాదారు మోనా గుప్తా నేతృత్వంలోని రెండు బృందాలు అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 23 ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను పరిశీలించాయి. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, కమిషనర్ కేవీఎన్ చక్రధర్‌బాబుకు నివేదిక అందజేశాయి. ప్రజాభిప్రాయ సేకరణ విధానాన్ని జాతీయ నూతన ఆవిష్కరణల పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించాయి. రాష్ట్రంలో 18 ఏళ్లు పైబడిన వారికే అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) పరీక్షలు నిర్వహించడం, అల్లూరి జిల్లాలో గిరిజన గర్భిణులకు ముందస్తు నిరీక్షణ వసతి గృహాలు, 26 సమీకృత ప్రయోగశాలలు, ఆశా కార్యకర్తలకు రూ.10 వేల గౌరవ వేతనం, తణుకులో సాధారణ ప్రసవాల నిర్వహణను బృందాలు అభినందించాయి. అదే సమయంలో అరకులో గోప్యత, నర్సుల శిక్షణ కొరత, అల్లూరిలో టీనేజ్ గర్భధారణలు, తణుకులో పడకల కొరత, కొన్ని పీహెచ్‌సీల్లో నిధుల వెనక్కి పంపడం వంటి లోపాలను ఎత్తిచూపాయి. ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సిబ్బందికి సమగ్ర శిక్షణ ప్రణాళిక రూపొందించాలని సూచించాయి. కేంద్ర బృందాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని వీరపాండియన్, చక్రధర్‌బాబు తెలిపారు.

సంపాదకీయం



డీలిమిటేషన్ పోరు..
మారుతున్న రాజకీయ లెక్కలు!

దేశ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసే నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ బిల్లులు మరోసారి పార్లమెంటు వేదికగా రసవత్తర చర్చకు తెరలేపుతున్నాయి. శుక్రవారం కేంద్ర మంత్రివర్గం ఈ రెండింటికీ ఆమోదముద్ర వేయడంతో, నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు జరిగే ప్రత్యేక సమావేశాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 2029 నుంచి మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్యను 850కి పెంచేలా కేంద్రం కొత్త బిల్లును సిద్ధం చేసింది. ఏప్రిల్ 17న ఓటింగ్‌లో ఎదురుదెబ్బ తగిలిన నేపథ్యంలో, ఈసారి 'మిషన్ 360' కోసం కేంద్రం వ్యూహాత్మకంగా పావులు కదుపుతుండగా, ప్రాంతీయ, విపక్ష పార్టీల వైఖరుల్లో కదలికలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

ఏప్రిల్ అనుభవం.. సంఖ్యాబలం లెక్కలు

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభకు హాజరై ఓటు వేసే సభ్యుల్లో మూడింట రెండొంతుల మెజారిటీ తప్పనిసరి. ఏప్రిల్ 17న 528 మంది ఓటింగ్‌లో పాల్గొనగా, అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. అవసరమైన 352 ఓట్ల మార్కుకు కేంద్రం 54 ఓట్ల దూరంలో ఆగిపోయింది. ప్రస్తుతం లోక్‌సభలో 540 మంది పూర్తిస్థాయిలో హాజరైతే సుమారు 360 ఓట్లు అవసరమవుతాయి. కొందరు ఎంపీలు గైర్హాజరైతే ఈ మార్క్ కొంత తగ్గే అవకాశం ఉంది. కేంద్ర వర్గాల అంచనా ప్రకారం ప్రస్తుతం ఎన్డీయేకు 319 మంది ఎంపీల మద్దతు ఉంది. ఇందులో బీజేపీ (241), టీఎంసీ నుంచి బయటకు వచ్చి నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరిన 20 మంది ఎంపీలతో పాటు శిరోమణి అకాలీదళ్ ఎంపీ ఉన్నారు. శరద్ పవార్ ఎన్‌సీపీ (8), డీఎంకే (22) అండగా నిలిస్తే ఆ సంఖ్య 350కి చేరుతుంది. అయినా 360 మార్కు కోసం మిగిలిన పది ఓట్ల సమీకరణపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది.

టీఎంసీ తిరుగుబాటు ఎంపీల ఓట్లపై చర్చ

బిల్లు ఆమోదంలో టీఎంసీకి చెందిన 20 మంది తిరుగుబాటు ఎంపీల ఓట్లు అత్యంత కీలకంగా మారాయి. లోక్‌సభలోని 28 మంది టీఎంసీ ఎంపీల్లో 20 మంది జూన్‌లో ఎన్‌సీపీఐలో విలీనమవుతున్నట్లు ప్రకటించి ఎన్డీయేకు మద్దతిచ్చారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వీరిపై అనర్హత వేటు వేయాలని టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేసి ఆరు నెలలైనా నిర్ణయం వెలువడలేదు. స్పీకర్ అధికారికంగా అనర్హులుగా ప్రకటించేంత వరకు వారికి ఓటు హక్కు ఉంటుందని లోక్‌సభ సచివాలయ వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై టీఎంసీ రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆ 20 మంది వేసే ఓట్లను చట్టబద్ధంగా పరిగణించవచ్చా అని ప్రశ్నించారు.

డీఎంకే షరతులు.. స్టాలిన్ స్పష్టత

కాంగ్రెస్‌తో విభేదించి ఇండియా కూటమి నుంచి వైదొలిగిన డీఎంకే వైఖరి కీలకంగా మారింది. అన్ని రాష్ట్రాల్లో సమానంగా 50 శాతం సీట్లు పెంచేలా కేంద్రం బిల్లు సవరించిందన్న ప్రచారంతో డీఎంకే మద్దతివ్వొచ్చన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే మద్దతు కోసం ఆ పార్టీ రెండు షరతులు విధించింది. 50 శాతం సమాన పెంపుతో పార్లమెంటులో తమిళనాడుకున్న 7.18 శాతం వాటా (ప్రస్తుతం 39 సీట్లు, పెంపుతో 59 అవుతాయి) తగ్గకూడదని, 1971 జనాభా లెక్కల ప్రకారం ఉన్న ప్రాతినిధ్య నిష్పత్తిని మరో 25 ఏళ్లు యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తోంది. వీటిపై నోటిమాట హామీ కాకుండా బిల్లు ముసాయిదాలోనే చేర్చాలని పట్టుబడుతోంది. మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రధాన డిమాండ్ల నుంచి వెనక్కి తగ్గబోమని డీఎంకే అధినేత స్టాలిన్ శుక్రవారం స్పష్టం చేశారు. మీడియా ఊహాగానాలు, వెన్నుపోటుదారుల విమర్శలు తమ సంకల్పాన్ని కదిలించలేవని, పదవుల కోసం సిద్ధాంతాలను తాకట్టు పెట్టిన వారిపై పరోక్షంగా మండిపడ్డారు. 50 శాతం సమాన పెంపు ఫార్ములా ప్రతిపాదించినా, సీట్ల సంఖ్య పరంగా ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరం పెరుగుతుందన్న ఆందోళన రాజకీయ వర్గాల్లో ఇంకా కొనసాగుతోంది.

శరద్ పవార్ పార్టీలో భిన్న స్వరాలు

ఎనిమిది మంది ఎంపీలు ఉన్న ఎన్‌సీపీ (శరద్ పవార్ వర్గం) నుంచి శుక్రవారం భిన్న సంకేతాలు వెలువడ్డాయి. శరద్ పవార్‌తో భేటీ అనంతరం ఎమ్మెల్యే జితేంద్ర అవ్హాడ్ మాట్లాడుతూ.. డీలిమిటేషన్ రాజ్యాంగపరమైన అవసరమని పవార్ భావిస్తున్నారని, బిల్లుకు తమ పార్టీ మద్దతిస్తుందని ప్రకటించారు. అయితే ఎంపీ సుప్రియా సూలే దీనికి భిన్నంగా స్పందించారు. బిల్లు ముసాయిదా పరిశీలించాకే అధికారిక వైఖరి వెల్లడిస్తామని, గుడ్డిగా వ్యతిరేకించడం లేదా సమర్థించడం సరికాదని అన్నారు. డీహైడ్రేషన్‌తో పవార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున శనివారం ఢిల్లీలో జరిగే ఇండియా కూటమి భేటీకి తన స్థానంలో ఎంపీ నీలేశ్ లంకే హాజరవుతారని ఆమె తెలిపారు. ప్రత్యేక సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆ పార్టీ ఎంపీలకు విప్ జారీ చేసింది.

విపక్షాల వ్యూహంపై సర్వత్రా ఆసక్తి

ప్రత్యేక సమావేశాలకు ముందు అధికార, విపక్ష శిబిరాల్లో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్రాల సీట్ల వాటాకు భంగం కలగని సవరణలతో విస్తృత మద్దతు కూడగట్టాలని కేంద్రం ప్రయత్నిస్తుండగా, శనివారం భేటీ అవుతున్న ఇండియా కూటమి రచించే ఉమ్మడి వ్యూహంపై ఆసక్తి నెలకొంది. డీఎంకే, ఎన్‌సీపీ తుది నిర్ణయాలు, టీఎంసీ తిరుగుబాటు ఎంపీల ఓట్లు, మిగిలిన పది ఓట్ల సమీకరణమే 'మిషన్ 360' భవితవ్యాన్ని తేల్చనున్నాయి.

మహిళా, డీలిమిటేషన్ బిల్లులకు కేబినెట్ ఓకే

- చట్టసభల్లో 33 శాతం మహిళా కోటా, 50 శాతం సీట్ల పెంపు
- ఏ రాష్ట్రం వాటా తగ్గకుండా బిల్లులో కీలక సవరణలు
- ఈ నెల 30 నుంచి జరిగే ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశం
- 'మిషన్ 360'పై ఎన్డీయే గురి.. శనివారం ఇండి కూటమి భేటీ



న్యూఢిల్లీ, నవంబర్ 27 (సమయం న్యూస్): నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపడిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన 'సేవా తీర్థ్'లో శుక్రవారం జరిగిన ప్రత్యేక భేటీలో కేబినెట్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుతో పాటు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 3 వరకు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో వీటిని ప్రవేశపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పునర్విభజన తర్వాత ఏ రాష్ట్రమూ తన లోక్‌సభ సీట్ల నిష్పత్తిని కోల్పోకుండా బిల్లులో కేంద్రం కీలక సవరణలు చేసినట్లు సమాచారం. అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం మేర సీట్లు పెరిగేలా, జనగణనతో సంబంధం లేకుండానే పునర్విభజన ప్రక్రియ చేపట్టేలా విధివిధానాల్లో మార్పులు చేసింది. ఈ బిల్లు ద్వారా ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను 850 వరకు పెంచాలని ప్రతిపాదిస్తోంది.

'మిషన్ 360'.. సంఖ్యాబలంపై ఎన్డీయే కసరత్తు

ఈ ఏడాది ఏప్రిల్‌లో డీలిమిటేషన్‌తో కూడిన మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టగా, తగిన సంఖ్యాబలం లేక వీగిపోయింది. ఈసారి ఎలాగైనా ఆమోదింపజేసుకోవాలని పట్టుదలగా ఉన్న మోదీ సర్కారు 'మిషన్ 360' లక్ష్యంతో పావులు కదుపుతోంది. రాజ్యాంగ సవరణ బిల్లు కావడంతో సభకు హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతుల మెజారిటీ తప్పనిసరి. లోక్‌సభలోని మొత్తం 543 స్థానాల్లో మూడు ఖాళీగా ఉన్నాయి. స్పీకర్ మినహా 539 మంది హాజరైతే బిల్లు గట్టెక్కడానికి 360 మంది మద్దతు అవసరం. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు గతంలో 293 మంది ఎంపీలు ఉండగా, ఇటీవల టీఎంసీ నుంచి చీలిన 20 మంది ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరి ఎన్డీయేకు మద్దతు ప్రకటించారు. శివసేనఉయూబీటీకి చెందిన ఆరుగురు ఎంపీలు ఏక్‌నాథ్ శిందే వర్గంలో చేరడంతో ఎన్డీయే బలం 319కి పెరిగింది. అంటే మరో 41 మంది ఎంపీల మద్దతు అవసరం.

మారుతున్న వైఖరి.. కలిసొచ్చే సమీకరణాలు

అన్ని రాష్ట్రాల్లో సమానంగా 50 శాతం సీట్లు పెంచే నిబంధనపై కేంద్రం సంకేతాలివ్వడంతో గతంలో బిల్లును వ్యతిరేకించిన డీఎంకే, ఎన్‌సీపీఉఎస్పీ పార్టీలు సానుకూలంగా స్పందిస్తున్నాయి. 50 శాతం పెంపుపై లిఖితపూర్వక హామీ ఉంటే మద్దతుకు అభ్యంతరం లేదని ఎన్‌సీపీఉ ఎస్పీ నేత సుప్రియా సూలే స్పష్టం చేయగా, తమిళనాడుకు ప్రస్తుతం ఉన్న 7.2 శాతం వాటాను కొనసాగిస్తే మద్దతిస్తామని డీఎంకే చెబుతోంది. ఈ రెండు పార్టీలకు కలిపి 30 మంది ఎంపీలు ఉన్నారు. వీరితో పాటు బీఆర్ఎస్, వైసీపీ (నలుగురు ఎంపీలు), యూపీపీఎల్ (ఒక ఎంపీ) మద్దతు తోడైతే ఎన్డీయే బలం 354 దాటుతుంది. దీనికి తోడు సభలో హాజరు సమీకరణాలు కూడా కేంద్రానికి కలిసొస్తున్నాయి. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ సస్పెన్షన్‌లో ఉండగా, ఎంపీలు అమృత్‌పాల్ సింగ్, షేక్ రషీద్ జైలులో ఉన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ ఆగా రుహుల్లా రాజీనామా చేశారు. వీరు నలుగురూ ఓటింగ్‌లో పాల్గొనలేరు. ఎంఐఎం, ఏఎస్పీ, జెడ్పీఎం పార్టీల ముగ్గురు ఎంపీలు, ముగ్గురు స్వతంత్రుల్లో కొందరు గైర్హాజరైనా మెజారిటీ మార్క్ మరింత తగ్గి బిల్లు సులువుగా గట్టెక్కే అవకాశం ఉంది. ఉభయ సభల్లో తమకు సరిపడా సంఖ్యాబలం ఉందని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తోంది.

శనివారం ఇండి కూటమి వ్యూహరచన

మరోవైపు విపక్ష ఇండి కూటమి ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పార్లమెంటులో బిల్లును అడ్డుకునేందుకు ఉమ్మడి వ్యూహం రచించేందుకు కూటమి నేతలు శనివారం సమావేశం కానున్నారు. ఈ బిల్లులు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటుండగా, నియోజకవర్గాల పునర్విభజనపై వివిధ రాష్ట్రాలు, విపక్షాల స్పందనపై ఉత్కంఠ నెలకొంది.

డీలిమిటేషన్‌పై నేడు విపక్షాల భేటీ

- ఉదయం 11.30కి ఇండి కూటమి వ్యూహరచన
- ఎంపీలకు విప్ జారీ చేసిన కాంగ్రెస్
- రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించిన జైరాం రమేశ్
- రాష్ట్ర ప్రయోజనాల్లో రాజీ లేదన్న స్టాలిన్



న్యూఢిల్లీ, నవంబర్ 27 (సమయం న్యూస్) : పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న డీలిమిటేషన్ బిల్లును ఎదుర్కొనేందుకు విపక్ష ఇండి కూటమి అప్రమత్తమైంది. సభలో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహం, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు ఇండి కూటమి, ఇతర విపక్ష పార్టీలు శనివారం ఉదయం 11.30 గంటలకు సమావేశం కానున్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని కేంద్రం దేశ ప్రజలకు పెద్ద ఉచ్చు పన్నేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. డీఎంకే రాజ్యాంగానికి కట్టుబడి ఉంటుందన్న ఆయన, ఈ భేటీ కోసం అన్ని ప్రతిపక్ష పార్టీలను సంప్రదిస్తున్నామని వెల్లడించారు. మరోవైపు, ప్రత్యేక సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ తన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు విప్ జారీ చేసింది. నవంబర్ 29 నాటికి అందరూ ఢిల్లీకి చేరుకోవాలని ఆదేశించింది.

రాజ్యాంగంపై దాడి: జైరాం రమేశ్

లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాన్ని రాజ్యాంగంపై జరిగిన దాడిగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అభివర్ణించారు. తయారీ పరిశ్రమను పునరుద్ధరించడంలో విఫలమైన మోదీ ప్రభుత్వం ఆందోళనతో చేస్తున్న నిస్సహాయ చర్యగా ఈ ప్రత్యేక సెషన్‌ను పేర్కొన్నారు. మోదీఉషా జోడీ మరోసారి అబద్ధాలు చెబుతోందని ఆయన ఆరోపించారు. 2023 సెప్టెంబర్‌లోనే పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన 'నారీ శక్తి వందన్ అధినియమ్'ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం మహిళా రిజర్వేషన్ కోసం కాదని, బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా నియోజకవర్గాల పునర్విభజన కోసమేనని విమర్శించారు. మరో 25 ఏళ్ల పాటు లోక్‌సభ ఎంపీల సంఖ్యను ఇలాగే కొనసాగిస్తూ, 2029 ఎన్నికల నుంచే మహిళలకు మూడో వంతు కోటా కల్పించాలన్నదే కాంగ్రెస్ స్పష్టమైన వైఖరని స్పష్టం చేశారు.

మద్దతిచ్చేవారు దేశద్రోహులే: సంజయ్ రౌత్

ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లు దేశ, ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ మండిపడ్డారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తప్పదని భావించిన ప్రభుత్వం లోక్‌సభ సభ్యుల సంఖ్యను 860కి పెంచి పునర్విభజన చేపట్టాలని యోచిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు అనుకూలంగా ఓటేసేవారు చరిత్రలో దేశద్రోహులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రయోజనాల్లో రాజీ లేదు: స్టాలిన్

లోక్‌సభలో తమిళనాడుకు ఉన్న ప్రాతినిధ్య వాటాను కాపాడాలని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎటువంటి రాజీకి తావులేదని డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. పునర్విభజన వల్ల కలిగే ప్రమాదాలపై తొలుత గళమెత్తింది డీఎంకేనే అని, సరైన పద్ధతిలో ప్రక్రియ జరగాలని దేశవ్యాప్త నేతలు చెన్నైలోనే ఏకమై డిమాండ్ చేశారని గుర్తుచేశారు. డీలిమిటేషన్ బిల్లుకు మద్దతిచ్చి డీఎంకే చారిత్రక తప్పిదం చేయదని వీసీకే అధినేత తిరుమావళవన్ విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంటులో బిల్లును ఓడించేందుకు టీవీకే, కాంగ్రెస్, ఇతర ఇండి కూటమి భాగస్వామ్య పక్షాలు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

సీపీఐ వ్యతిరేకత.. భేటీకి సుప్రియ దూరం

మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం ఆమోదయోగ్యం కాదని, ప్రతిపాదిత బిల్లును తాము వ్యతిరేకిస్తామని సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. మహిళా కోటాకు తాము మద్దతిచ్చామని, వైఖరిలో మార్పు చేసుకున్న పార్టీలు వివరణ ఇవ్వాలని కోరారు. మరోవైపు, డీలిమిటేషన్ బిల్లు ముసాయిదాను గానీ, ప్రత్యేక సమావేశాల ఎజెండాను గానీ ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదని ఎన్‌సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. తన తండ్రి శరద్ పవార్ ఆసుపత్రిలో ఉన్నందున శనివారం జరిగే ఇండి కూటమి సమావేశానికి తాను హాజరుకాలేకపోతున్నానని తెలిపారు

కొలీజియంలో ఒకే వర్గానికి పెద్దపీట!

జోక్యం కోరుతూ రాష్ట్రపతి ముర్ముకు మాజీ సీజేఐ గవాయ్ లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 27 (సమయం న్యూస్) : ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకాలకు సిఫార్సులు చేసే కొలీజియం వ్యవస్థ ప్రతిభ, సర్వసమావేశకత (ఇన్‌క్లూసివ్‌నెస్) సూత్రాలను పూర్తిగా విస్మరిస్తోందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఆరోపించారు. ఇతరులను పక్కనపెట్టి సమాజంలోని ఒక ప్రత్యేక వర్గానికే సిఫార్సుల్లో ప్రాధాన్యమిస్తున్నారని పేర్కొంటూ ఆయన శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఇటీవలి నియామకాలు, బదిలీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. హైకోర్టులు, సుప్రీంకోర్టులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల తక్కువ ప్రాతినిధ్యంపై జోక్యం చేసుకోవాలని కోరారు. తాను కొలీజియం సభ్యుడిగా, సీజేఐగా ఉన్నప్పుడు వైవిధ్య సూత్రాలను పాటించానని తెలిపారు.గత 75 ఏళ్లుగా సుప్రీంకోర్టు స్వరూపంలో పెద్దగా మార్పు రాలేదని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు, మహిళలతో పాటు ఇతర అగ్రవర్ణాలనూ పక్కనపెట్టి ఒకే వర్గం పట్టు సాధించిందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. 2018 నుంచి నియమితులైన 715 మంది హైకోర్టు న్యాయమూర్తుల్లో కేవలం 22 మంది ఎస్సీలు, 16 మంది ఎస్టీలు, 89 మంది ఓబీసీలు, 37 మంది మైనారిటీలు మాత్రమే ఉన్నారని గణాంకాలతో వివరించారు. 2021ఉ2026 మధ్య నియామకాల్లో అగ్రవర్ణాల వాటా దాదాపు 80 శాతంగా ఉండగా, జనాభాలో 40ఉ50 శాతం ఉన్న ఓబీసీలకు 14 శాతానికి లోపే వాటా దక్కిందన్నారు. దేశ జనాభాలో 5 శాతానికి లోపు ఉన్న ఒక వర్గానికి సుప్రీంకోర్టులో 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం ఉందని, ఇది ఇటీవల మరింత పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

బెంగాల్ ప్రతిపక్ష నేత నియామకం రద్దు

10 రోజుల్లో తాజా ఉత్తర్వులివ్వాలని స్పీకర్‌కు ఆదేశం

కోల్‌కతా, నవంబర్ 27 (సమయం న్యూస్): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా టీఎంసీ రెబల్ నేత రితబ్రత బెనర్జీ, చీఫ్ విప్‌గా ఎమ్మెల్యే అఖ్ఖుజ్జమాన్ నియామకాలను కలకత్తా హైకోర్టు శుక్రవారం రద్దు చేసింది. అసెంబ్లీ స్పీకర్ రథీంద్ర బోస్ తీసుకున్న నిర్ణయం చట్టబద్ధంగా సమర్థనీయం కాదని స్పష్టం చేసిన జస్టిస్ కృష్ణారావు ఏకసభ్య ధర్మాసనం.. ఈ అంశాన్ని పునఃపరిశీలించి, 10 రోజుల్లోగా సహేతుక కారణాలతో తాజా ఉత్తర్వులు జారీ చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. దీంతో మమతా బెనర్జీ వర్గానికి భారీ ఊరట లభించింది. మే నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో ఓటమితో మమత 15 ఏళ్ల పాలనకు తెరపడగా, ఆ తర్వాత టీఎంసీలో భారీ చీలిక ఏర్పడింది. మే 6న 70 మంది ఎమ్మెల్యేలు సీనియర్ నేత శోభన్‌దేవ్ చటోపాధ్యాయను ప్రతిపక్ష నేతగా ఎన్నుకోగా, సంతకాలు ఫోర్జరీ చేశారంటూ రితబ్రత స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం 59 మంది ఎమ్మెల్యేలతో 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరిట వేరుపడిన రితబ్రతను జూన్ 3న స్పీకర్ ప్రతిపక్ష నేతగా గుర్తించారు. దీనిని సవాల్ చేస్తూ శోభన్‌దేవ్ కోర్టును ఆశ్రయించారు. జులైలో డివిజన్ బెంచ్ ఇచ్చిన రెండు నెలల మధ్యంతర గడువు అక్టోబర్ 18న ముగిసినా, వారు ప్రభుత్వ సౌకర్యాలు అనుభవిస్తున్నారని ఆయన మరోసారి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణ అనంతరం హైకోర్టు రెబల్ నేతల నియామకాలను కొట్టివేసింది. మరోవైపు టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తుపై మమత, రితబ్రత వర్గాల మధ్య నెలకొన్న వివాదంపై కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం తొలి విచారణ చేపట్టింది.





వైకుంఠ ద్వార దర్శన టికెట్ల తేదీలు ఖరారు

డిసెంబర్ 20 నుంచి 29 వరకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు

నవంబర్ 28న శ్రీవాణి, 30న రూ.300 దర్శన టికెట్ల విడుదల

డిసెంబర్ 1ఉ5 వరకు సర్వదర్శన టోకెన్ల ఈఉడిప్ నమోదు

ఏకాదశి, ద్వాదశి రోజుల్లో వీఐపీ బ్రేక్, రూ.300 దర్శనాలు రద్దు

తిరుమల, నవంబర్ 27 (సమయం న్యూస్) : తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 20 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి వివిధ దర్శన టికెట్లు, టోకెన్ల విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుక్రవారం ప్రకటించింది. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా సాధారణ భక్తులకు అధిక సంఖ్యలో దర్శనం కల్పించేందుకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లను ఈఉడిప్ విధానంలో కేటాయించనున్నట్లు వెల్లడించింది.

టికెట్లు, టోకెన్ల విడుదల వివరాలు:

నవంబర్ 28: ఉదయం 10 గంటలకు శ్రీవాణి దర్శన టికెట్ల కోటా విడుదల.

నవంబర్ 30: ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల.

డిసెంబర్ 1-5: స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తులు ఈఉడిప్‌లో నమోదు చేసుకునే అవకాశం.

డిసెంబర్ 7: మధ్యాహ్నం 3 గంటలకు ఈఉడిప్ ద్వారా టోకెన్ల కేటాయింపు.

డిసెంబర్ 8: ఉదయం 10 గంటలకు దాతల దర్శన కోటా టికెట్ల విడుదల.

డిసెంబర్ 20, 21 తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ రెండు రోజుల్లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కూడా ఉండవని తెలిపింది. భక్తులందరూ దర్శన టికెట్లు, టోకెన్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

జాతీయ చలనచిత్ర అవార్డుల జ్యూరీ చైర్మన్‌గా బాలకృష్ణ

2025 అవార్డుల ఎంపికకు కమిటీ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం

సభ్యులుగా అల్లు అరవింద్, ఎస్. గోపాల్ రెడ్డి, ప్రభ నియామకం

కన్వీనర్‌గా ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్



అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): 2025 సంవత్సరానికి సంబంధించిన జాతీయ చలనచిత్ర అవార్డుల ఎంపిక ప్రక్రియ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జ్యూరీ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రముఖ సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఈ కమిటీ చైర్మన్‌గా నియమించింది. జ్యూరీ కమిటీ సభ్యులుగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఎస్. గోపాల్ రెడ్డి, ప్రభలను ప్రభుత్వం నియమించింది. ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఈ జ్యూరీ కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. 2025 సంవత్సరానికి సంబంధించిన జాతీయ చలనచిత్ర అవార్డుల ఎంపిక ప్రక్రియను ఈ కమిటీ నిర్వహించనుంది.

పాక్ చొరబాటుదారుడిని కాల్చి చంపిన బీఎస్ఎఫ్

పఠాన్‌కోట్ సరిహద్దులో శుక్రవారం తెల్లవారుజామున ఘటన

120 మీటర్లు భారత్‌లోకి చొరబడిన 20 ఏళ్ల యువకుడు

హెచ్చరికలను బేఖాతరు చేయడంతో జవాన్ల కాల్పులు

పఠాన్‌కోట్, నవంబర్ 27 (సమయం న్యూస్) : అంతర్జాతీయ సరిహద్దు గుండా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ చొరబాటుదారుడిని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్లు కాల్చి చంపారు. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకోగా, అనంతరం బీఎస్ఎఫ్ దళాలు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. పంజాబ్‌లోని పఠాన్‌కోట్ జిల్లాలో సరిహద్దు గుండా పాకిస్థాన్‌కు చెందిన 20 ఏళ్ల యువకుడు భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. భారత భూభాగంలోకి సుమారు 120 మీటర్ల వరకు చొరబడిన అతడిని గుర్తించిన బీఎస్ఎఫ్ జవాన్లు వెనక్కు వెళ్లిపోవాలని హెచ్చరించారు. అయినా ఆ యువకుడు లెక్కచేయకుండా ముందుకు రావడానికి ప్రయత్నించడంతో దళాలు కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో అతడు అక్కడికక్కడే మరణించాడు. కాగా, గత నెల (అక్టోబర్) రెండో తేదీన కూడా పంజాబ్‌లోని తరన్ తారన్ జిల్లాలో ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. సరిహద్దు నుంచి భారత్‌లోకి ప్రవేశించేందుకు ముగ్గురు పాకిస్థాన్ వ్యక్తులు ప్రయత్నించగా, వారిలో ఒకరు వెనుతిరిగారు. భారత భూభాగం వైపు కదిలిన మిగిలిన ఇద్దరు చొరబాటుదారులను బీఎస్ఎఫ్ దళాలు గుర్తించి కాల్పులు జరిపి హతమార్చాయి.



భక్త కనకదాసుకు పోలీసుల ఘన నివాళి

- **జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు**
- **ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో చిత్రపటానికి పూలమాలలు**
- **కుల అసమానతలపై పోరాడిన సంస్కర్త: ఆర్ఐ సీతారామరెడ్డి**



ఒంగోలు, నవంబర్ 27 (సమయం న్యూస్) : భక్త కనకదాసు జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా పోలీసులు ఘన నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్ఐ సీతారామరెడ్డి మాట్లాడుతూ.. భక్త కనకదాసు 1509వ సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలో జన్మించి విశిష్టమైన కవిగా, తత్వవేత్తగా, సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొందారని కొనియాడారు. తన రచనలు, కీర్తనల ద్వారా సమాజంలోని కుల అసమానతలను రూపుమాపేందుకు కనకదాసు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన రచనలు ప్రజల్లో భక్తి, మానవత, సమానత్వం, న్యాయం, సత్యం వంటి విలువలను బోధించాయని సీతారామరెడ్డి పేర్కొన్నారు.





తుపానులను తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ

- **రూ.4,851 కోట్లతో తీర ప్రాంత నెట్‌వర్క్ పటిష్ఠీకరణ**
- **90 శాతం నిధులివ్వాలని కేంద్రమంత్రి ఖట్టర్‌కు విజ్ఞప్తి**
- **మూడేళ్లలో పనులు పూర్తి చేసేలా రాష్ట్ర కార్యాచరణ**
- **తుపాను సాయంపై భట్టి విక్రమార్కకు గొట్టిపాటి కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ, నవంబర్ 27 (సమయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లో తుపానులను సమర్థంగా ఎదుర్కొనేలా విద్యుత్ పంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వివిధ రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్ర ప్రతిపాదనలను వివరించారు. ఇటీవల రాష్ట్రంలో వరుసగా బీభత్సం సృష్టించిన అర్నబ్, మురసు తుపానుల కారణంగా విద్యుత్ వ్యవస్థకు జరిగిన భారీ నష్టాన్ని కేంద్రమంత్రికి గొట్టిపాటి వివరించారు. తుపానుల సమయంలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు దెబ్బతినడంతో లక్షలాది కనెక్షన్లకు సరఫరా నిలిచిపోయిన విషయాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రకృతి విపత్తుల ప్రభావాన్ని తగ్గించేందుకు తీర ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన పటిష్ఠమైన విద్యుత్ వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా భూగర్భ కేబుళ్ల ఏర్పాటుతో పాటు విద్యుత్ లైన్లను స్పన్‌పోల్స్‌తో పునర్నిర్మించేందుకు రూ.4,851 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపి 90 శాతం నిధులను కేంద్రమే సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. మిగిలిన 10 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

కేంద్రం నుంచి ఆర్థిక సహకారం అందితే 2027ఉ28 నుంచి 2029ఉ30 వరకు మూడేళ్లలో ప్రతిపాదిత పనులన్నీ పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. భూగర్భ కేబుళ్లు, స్పన్‌పోల్స్‌తో విద్యుత్ పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేస్తే తుపానుల సమయంలో ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, సాంకేతిక నష్టాలను తగ్గించడంతో పాటు విపత్తుల అనంతరం పునరుద్ధరణ పనులను వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. తుపానుల సమయంలో ప్రతిసారీ దెబ్బతిన్న వ్యవస్థను పునరుద్ధరించడానికి భారీగా నిధులు ఖర్చు చేయడం కంటే, ముందుగానే విపత్తులను తట్టుకునే మౌలిక వసతులు నిర్మించడం మేలని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రతిపాదనపై కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్ చంద్ పాల్గొన్నారు. మరోవైపు విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి తెలంగాణ నుంచి హాజరైన ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. అర్నబ్, మురసు తుపానుల సమయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చి అందించిన సాయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అత్యంత క్లిష్ట సమయంలో తెలంగాణ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎర్రచందనం స్మగ్లర్లపై అటవీశాఖ మెరుపు దాడులు

- **కడపలో 114 దుంగలు, ఏడు వాహనాలు స్వాధీనం**
- **ఆంబులెన్స్, కార్లలో తరలిస్తుండగా ముగ్గురి అరెస్టు**
- **అటవీశాఖ, టాస్క్‌ఫోర్స్ బృందాలను అభినందించిన పవన్**
- **స్మగ్లింగ్ మూలాలను తేల్చాలని అధికారులకు ఆదేశం**



అమరావతి/కడప, నవంబర్ 27 (సమయం న్యూస్) : ఎర్రచందనం దొంగలు దుంగ వైపు చూడాలంటేనే వెన్నులో వణుకు రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అక్రమ రవాణా ముఠాలకు ఉన్న అన్ని దారులూ మూసుకుపోయేలా ఆపరేషన్లు నిర్వహించాలని యాంటీ రెడ్ శాండర్స్ టాస్క్‌ఫోర్స్, అటవీశాఖ అధికారులకు సూచించారు. వైఎస్సార్ కడప డివిజన్ పరిధిలో శుక్రవారం అటవీశాఖ అధికారులు వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన మెరుపు దాడుల్లో సుమారు 114 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో పాల్గొన్న కడప జిల్లా అటవీశాఖ అధికారి, సిబ్బందిని పవన్ కల్యాణ్ అభినందించారు. సమన్వయంతో, వ్యూహాత్మకంగా పనిచేసి అక్రమ రవాణాను గుర్తించి నిందితులను పట్టుకున్నారని కొనియాడారు. ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టాస్క్‌ఫోర్స్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వైఎస్సార్ కడప డివిజన్ పరిధిలోని పలు మార్గాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు, గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సినిమా ఫక్కీలో ఆంబులెన్స్‌లు, కార్లలో తరలిస్తున్న ఎర్రచందనం దుంగలను గుర్తించినట్లు వివరించారు. ఐదు ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, 114 ఎర్రచందనం దుంగలు, ఏడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాల్లో ఒక మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు టయోటా ఇన్నోవా కార్లు, రెండు ఆటోలు, ఒక ద్విచక్ర వాహనంతో పాటు ఒక ఆంబులెన్స్ ఉన్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తప్పించుకున్న ఇతర నిందితులను గుర్తించి తక్షణం అరెస్టు చేయాలని, స్మగ్లింగ్ మూలాలు తెలుసుకునేలా దర్యాప్తు సాగాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అటవీ సంపదను కొల్లగొట్టే అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





పాఠశాలల వద్ద జంక్ ఫుడ్‌పై కొరడా

79 స్టాల్స్ సీజ్.. 21 కేంద్రాల లైసెన్సులు రద్దు

50 మీటర్ల పరిధిలో విక్రయాలు, ప్రకటనలపై నిషేధం

మహారాష్ట్రలో 422 బడుల్లో ఎఫ్‌డీఏ విస్తృత తనిఖీలు

ముంబై, నవంబర్ 27 (సమయం న్యూస్): పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠశాలలకు 50 మీటర్ల పరిధిలో జంక్ ఫుడ్ విక్రయాలు, ప్రకటనలపై మహారాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధం అమలులో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కఠిన చర్యలకు దిగింది. నాలుగు నెలల క్రితం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన ఆహార విక్రయ కేంద్రాలపై అధికారులు కొరడా ఝుళిపించారు. 2026 ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా 422 పాఠశాలల పరిసరాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన 79 జంక్ ఫుడ్ స్టాల్స్‌ను సీజ్ చేయగా, మరో 21 విక్రయ కేంద్రాల లైసెన్సులను సస్పెండ్ చేశారు. పాఠశాలల పరిసరాల్లో పిల్లలకు అనారోగ్యకరమైన ఆహారం అందకుండా చూడటమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని ఎఫ్‌డీఏ స్పష్టం చేసింది. జులై 28, 2026న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. అధిక కొవ్వు, చక్కెర, ఉప్పు కలిగిన ఆహార పదార్థాల విక్రయాలు, ప్రకటనలు, ఉచిత పంపిణీని పాఠశాలల్లో, వాటి ప్రవేశ ద్వారాల నుంచి 50 మీటర్ల పరిధిలో పూర్తిగా నిషేధించారు. చిప్స్, ప్యాకేజ్డ్ స్నాక్స్, సమోసాలు, వడాపావ్ వంటి వేయించిన పదార్థాలు, కూల్‌డ్రింక్స్, చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లతో పాటు అధిక కొవ్వు, ఉప్పు, చక్కెర ఉండే ఇతర ఆహార పదార్థాలను పాఠశాలల సమీపంలో విక్రయించకూడదని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ నిబంధనలు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు వివిధ విద్యా మండళ్లకు అనుబంధంగా ఉన్న అన్ని విద్యాసంస్థలకు వర్తిస్తాయి. పాఠశాలల్లో క్యాంటీన్లు నిర్వహించే వారు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నుంచి రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ పొందాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఎస్పీ-కాంగ్రెస్ కలిసే ఉంటాయి: అఖిలేష్

విభేదాల ఊహాగానాలను తోసిపుచ్చిన ఎస్పీ అధినేత

యూపీ సీట్ల పంపకంపై ఇంకా కుదరని ఏకాభిప్రాయం

గెలిచే అభ్యర్థులకే టికెట్లు ఇస్తామని స్పష్టీకరణ

లక్నో, నవంబర్ 27 (సమయం న్యూస్): సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ మధ్య విభేదాలు తలెత్తాయన్న ఊహాగానాలను ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తోసిపుచ్చారు. ఎన్ని కుట్రలు జరుగుతున్నా తమ పార్టీలు కలిసికట్టుగానే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అఖిలేష్ మాట్లాడుతూ.. 2027 ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకంపై ఎస్పీ, కాంగ్రెస్ ఇంకా ఏకాభిప్రాయానికి రాలేదని తెలిపారు. చర్చల ద్వారా సీట్ల కేటాయింపు ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని వివరించారు. గెలుపోటములను దృష్టిలో పెట్టుకునే బరిలోకి దిగే అభ్యర్థులను ఎంచుకుంటామని చెప్పారు. "సీట్ల పంపకంపై కాంగ్రెస్, ఎస్పీ చర్చల్లో పాల్గొంటాయి. ఏ నియోజకవర్గంలో ఏ పార్టీ పోటీ చేయాలో చర్చిస్తాయి. ఎక్కడ ఎలాంటి అభ్యర్థిని నిలబెట్టాలో నిర్ణయిస్తాయి" అని అఖిలేష్ పేర్కొన్నారు. గెలిచే అవకాశాలున్న వారికే ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని తేల్చిచెప్పారు. కాగా, 2027లో జరగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు సాగుతున్నా ఇంకా ఓ కొలిక్కి రాలేదు. మొదటి విడత చర్చల్లో కాంగ్రెస్ 181 సీట్లు కావాలని డిమాండ్ చేయగా, తర్వాత తమకు 100 నుంచి 120 సీట్ల వరకు ఇస్తే చాలని పేర్కొంది. మరోవైపు కాంగ్రెస్‌కు 26 సీట్లు ఇస్తామని ఎస్పీ ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో సీట్ల కేటాయింపుపై త్వరలోనే స్పష్టతనిస్తామని అఖిలేష్ చెబుతున్నారు.

కేజ్రీవాల్ 'శీష్ మహల్'లోకి ప్రజలు, మీడియాకు అనుమతి

విలాసవంతమైన హంగులను చూపుతూ బీజేపీ విమర్శలు

కొవిడ్ వేళ రూ.56 కోట్ల ప్రజాధనం ఖర్చు చేశారని ఆరోపణ

8 బెడ్‌రూమ్‌లు, జకూజీ స్పా, 5 ఓఎల్ఈడీ టీవీల గుర్తింపు

న్యూఢిల్లీ, నవంబర్ 27 (సమయం న్యూస్): ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసంలోకి ఢిల్లీ ప్రభుత్వం తాజాగా ప్రజలను, మీడియాను అనుమతించింది. ఈ భవనం ఓ 'శీష్ మహల్' (అద్దాల ప్యాలెస్) అంటూ బీజేపీ తరచూ కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ విలాసవంతమైన హంగులన్నీ ఏర్పాటు చేసుకునేందుకు ఆయన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో భవనంలోని సౌకర్యాలను మీడియాకు చూపుతూ మరోసారి తీవ్రస్థాయిలో మండిపడింది. ప్రభుత్వ భవనాన్ని వాడనని గతంలో చెబుతుండే కేజ్రీవాల్.. ఆ తర్వాత తన అధికారిక నివాసం కోసం ఏకంగా రూ.56 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని బీజేపీ విమర్శించింది. కొవిడ్19 సంక్షోభ సమయంలో ప్రజలు కన్నుమూస్తుండగా ఈ శీష్ మహల్‌ను నిర్మించారని ఆరోపించింది. ఆ భవనంలోని ఓ గదిని చూపిస్తూ.. అక్కడి నుంచే కేజ్రీవాల్ ఫేస్‌బుక్ లైవ్‌లో పాల్గొనేవారని ఓ మంత్రి పేర్కొన్నారు. అక్కడున్న ఓ పాత కుర్చీని చూపిస్తూ తాను సాధారణ జీవితం గడుపుతున్నానని ప్రజలను కేజ్రీవాల్ నమ్మించేవారని విమర్శించారు. ప్రస్తుతం పీడబ్ల్యూడీ శాఖ పరిధిలో ఉన్న ఈ భవనంలో 8 బెడ్‌రూమ్‌లు, 12 టాయిలెట్లు, ఒక జకూజీ స్పా, ఖరీదైన కార్పెట్లు, ఐదు ఓఎల్ఈడీ టీవీలు సహా పలు ఇతర విలాసవంతమైన సౌకర్యాలు ఉన్నాయి.

మత్స్యకారుల ప్రాణరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించం

తుపాను హెచ్చరికలు, భద్రతా నిబంధనలు తప్పనిసరి

- మిగిలిన బోట్లకు త్వరగా ట్రాన్స్‌పాండర్లు అమర్చాలి
- అర్హులైన ప్రతి మత్స్యకారుడికీ బీమా రక్షణ కల్పించాలి
- సమగ్ర తనిఖీలకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి, నవంబర్ 27 (సమయం న్యూస్): మత్స్యకారుల ప్రాణరక్షణ, వారి కుటుంబాల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లే ప్రతి మత్స్యకారుడూ ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మత్స్యకారుల భద్రత, ట్రాన్స్‌పాండర్ల ఏర్పాటు, బోట్ల ఫిట్‌నెస్, బీమా సౌకర్యం తదితర అంశాలపై శుక్రవారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. తుపానులు, విపత్కర పరిస్థితుల్లో మత్స్యశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, ఆర్టీజీఎస్ జారీ చేస్తున్న హెచ్చరికలను పట్టించుకోకుండా కొందరు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్తుండటం ఆందోళనకరమని మంత్రి అన్నారు. సముద్రంపై ఎంత అనుభవం ఉన్నా ప్రకృతి విపత్తులను తేలిగ్గా తీసుకోవద్దని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను బలితీసుకుని కుటుంబాలను విషాదంలోకి నెడుతుందని హితవు పలికారు. తుపానుల సమయంలోనే కాకుండా సాధారణ వేటకు వెళ్లేటప్పుడు కూడా ప్రభుత్వం రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని (ఎస్ఓపీ) కచ్చితంగా అనుసరించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలపై ముందుగా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఆ తర్వాత కూడా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించడం మత్స్యకారుల ప్రాణాలను కాపాడటానికేనని స్పష్టం చేశారు.

ట్రాన్స్‌పాండర్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ

రాష్ట్రంలోని సుమారు 80 శాతం మత్స్యకార బోట్లకు ఇప్పటికే ట్రాన్స్‌పాండర్లు అమర్చినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. మిగిలిన బోట్లకు కూడా వీలైనంత త్వరగా వీటిని ఏర్పాటు చేసేందుకు మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సముద్రంలో అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ట్రాన్స్‌పాండర్లను ఎలా వినియోగించాలి, వాటి ద్వారా సహాయం ఎలా పొందాలనే అంశాలపై మత్స్యకారులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. పరికరాలను అమర్చడంతోనే బాధ్యత పూర్తయిందని భావించకుండా, అవి సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సాంకేతిక లోపాలున్న వాటికి తక్షణమే మరమ్మతులు చేయించాలని, సాధ్యంకాని పక్షంలో కొత్తవి అందించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారుల అలసత్వాన్ని ఉపేక్షించబోమని హెచ్చరించారు.

ప్రతి బోటు ఫిట్‌నెస్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలి

రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతాల్లోని మత్స్యకార బోట్ల ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలపై మరోసారి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఎన్ని బోట్లకు ట్రాన్స్‌పాండర్లు అమర్చారు, ఇంకా ఎన్నింటికి ఏర్పాటు చేయాల్సి ఉంది, అమర్చిన వాటిలో ఎన్ని పనిచేస్తున్నాయి, మిగిలిన బోట్లలో ఏర్పాటు చేయకపోవడానికి కారణాలేమిటనే వివరాలతో పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. సాంకేతిక సమస్యలతో పాటు అధికారుల స్థాయిలో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాన్నీ పరిశీలించాలన్నారు. సముద్రంలోకి వెళ్లే ముందే బోట్ల ఫిట్‌నెస్, రక్షణ పరికరాలు సక్రమంగా ఉన్నాయని మత్స్యకారులు నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. ట్రాన్స్‌పాండర్లు పాడైనా, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే సంబంధిత ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఎఫ్‌డీఓ), ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ లేదా గ్రామస్థాయిలోని విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ (వీఎఫ్ఏ)ను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. సిబ్బంది నుంచి సరైన స్పందన లేకపోతే నేరుగా తన దృష్టికి సందేశం ద్వారా తీసుకురావచ్చని, తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని మత్స్యకారులకు మంత్రి భరోసా ఇచ్చారు.

అర్హులైన ప్రతి మత్స్యకారుడికీ బీమా రక్షణ

మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో బీమా అత్యంత కీలకమని, అర్హులైన ఏ ఒక్కరూ దీనికి దూరం కాకూడదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్ఎఫ్‌డీబీ) ద్వారా అమలవుతున్న బీమా పథకం పరిధిలోకి అర్హులందరినీ తీసుకురావాలని కమిషనర్‌ను ఆదేశించారు. సముద్రంలో వేట సాగించేవారితో పాటు చేపలు, రొయ్యల చెరువుల్లో పనిచేసే కార్మికులు, ఫీడ్ రంగం సహా మత్స్య అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడిన వారికీ నిబంధనల మేరకు బీమా ప్రయోజనాలు అందేలా చూడాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హులు బీమా ప్రయోజనాలను కోల్పోతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, నష్టపోయిన మొత్తాన్ని ఆ అధికారుల నుంచే రికవరీ చేసే పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. చిన్నపాటి అలసత్వం కూడా ఓ మత్స్యకార కుటుంబానికి జీవితాంతం తీరని నష్టాన్ని మిగిల్చే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సమీక్షకు ఆదేశం

అనుకోకుండా జరిగే కొన్ని ప్రమాదాలను నివారించడం సాధ్యం కాకపోవచ్చని, అయితే మానవ తప్పిదాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగే ప్రాణనష్టాన్ని ఎంతమాత్రం సహించబోమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించకపోవడం, రక్షణ పరికరాలు అందించకపోవడం, సాంకేతిక లోపాలను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యశాఖ అధికారులతో తక్షణమే ప్రత్యేక సమీక్ష నిర్వహించి, భద్రతా ప్రమాణాల అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్‌కు సూచించారు. క్షేత్రస్థాయి చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అధికారి అప్రమత్తంగా వ్యవహరించేలా చూడాలన్నారు. మత్స్యకారుల ప్రతి ప్రాణం ప్రభుత్వానికి అత్యంత విలువైనదని, వారి భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మత్స్యకారులు ప్రభుత్వ హెచ్చరికలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మత్స్యకారుల ప్రాణరక్షణతో పాటు వారి కుటుంబాల సంక్షేమం, ఆర్థిక భద్రతకు కూటమి ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

వినోదం కంటే దేశమే ముఖ్యం: ఖుష్బూ

పాక్ వెబ్ సిరీస్ ప్రసారంపై నటి తీవ్ర అభ్యంతరం

చెన్నై, నవంబర్ 27 (సమయం న్యూస్): వినోదం కంటే దేశ ప్రయోజనాలు, జాతీయతా భావమే అత్యంత ముఖ్యమని ప్రముఖ నటి ఖుష్బూ సుందర్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు చెందిన వెబ్ సిరీస్ 'జో బచే హైన్ సంగ్ సమైత్తో'ను భారత్‌లో ప్రసారం చేయడాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఫవాద్ ఖాన్, మహీరా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ డిసెంబర్ 4న ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ఖుష్బూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. కళ నదిలా స్వేచ్ఛగా ప్రవహించాలని, దానికి హద్దులు ఉండకూడదని తాను విశ్వసిస్తానని ఖుష్బూ పేర్కొన్నారు. అయితే భారత్‌లో పాకిస్థాన్ సిరీస్‌ను ప్రసారం చేయడం.. ఇరు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ను మన గడ్డపై ఆడటానికి అనుమతించడంతో సమానమని పోల్చారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా భారత్ఉ పాక్ క్రికెట్ మ్యాచ్‌లకు అనుమతి లేనప్పుడు, ఈ సిరీస్‌నూ ప్రసారం చేయకూడదని తేల్చిచెప్పారు. "దర్శకనిర్మాతలు, నటులకు గౌరవం.. అలానే క్షమించండి. మేము భారతీయులం, మా దేశం మాకు ప్రథమం" అని పాక్ సినీ పరిశ్రమను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చివరగా 'సారే జహా సే అచ్ఛా హిందుస్తాన్ హమారా' అంటూ భావోద్వేగంగా ముగించారు. మరోవైపు పాకిస్థాన్ మూలాలున్న సినిమాలు, సిరీస్‌లు, పాటలు, పాడ్‌కాస్ట్‌లను భారత్‌లో స్ట్రీమింగ్ చేయకూడదని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ 2025 మే 8న జారీ చేసిన మార్గదర్శకాలను నెట్‌ఫ్లిక్స్‌కు మరోసారి గుర్తు చేసింది. గత ఏడాది జూన్‌లో తాము పాకిస్థాన్ కంటెంట్‌ను భారతీయ వినియోగదారులకు అందుబాటులో ఉంచలేదని నెట్‌ఫ్లిక్స్ తెలిపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ నిబద్ధతకు కట్టుబడి ఉండాలని కోరింది. ఈ సిరీస్‌ను నిలిపివేయాలని ఎఫ్‌డబ్ల్యూఐసీఈ, ఏఐసీడబ్ల్యూఏ వంటి సినీ సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో వాటికి మద్దతుగా ఖుష్బూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'జో బచే హైన్ సంగ్ సమైత్తో' అనే ఈ ఉర్దూ సిరీస్ 'ఆల్ ది లవ్ అవర్ హార్ట్స్ కేరీ' అనే ఆంగ్ల శీర్షికతోనూ ప్రసిద్ధి చెందింది. దీనికి మోమినా దురైద్ దర్శకత్వం వహించారు.

మహిళా ఐపీఎస్ వేధింపుల కేసులో ఎమ్మెల్యే అరెస్టు

కల్లకురిచ్చి, నవంబర్ 27 (సమయం న్యూస్) : తమిళనాడులో సంచలనం సృష్టించిన కల్లకురిచ్చి మహిళా ఐపీఎస్ అధికారి వేధింపుల కేసులో టీవీకే ఎమ్మెల్యే అరుల్ విఘ్నేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మెజిస్ట్రేట్ కోర్టు నుంచి వారెంట్ పొందిన ప్రత్యేక పోలీసు బృందం శుక్రవారం సాయంత్రం ఆయనను అదుపులోకి తీసుకుంది. కల్లకురిచ్చి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. అసభ్యకరమైన వాట్సాప్ సందేశాలు పంపడం, అనుచితంగా ప్రవర్తించడం వంటి తీవ్ర ఆరోపణలు ఎమ్మెల్యేపై ఉన్నాయి. అరుల్ విఘ్నేశ్‌పై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నందుకు మూడు రోజుల క్రితం టీవీకే ప్రభుత్వాన్ని మదురై కోర్టు నిలదీసింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. మరోవైపు ఎమ్మెల్యే అరుల్ విఘ్నేశ్‌ను కాపాడేందుకు టీవీకే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. కేసు వెనక్కు తీసుకోవాలని బాధితురాలిపై కొందరు ఒత్తిడి తెచ్చారని తెలిపారు. మదురై కోర్టు జోక్యం వల్లే ఇప్పటికైనా అరెస్టు జరిగిందని చెప్పారు. ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకోకుండా 116 రోజులు ఆలస్యం చేసినందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని స్టాలిన్ డిమాండ్ చేశారు.

తిరుప్పరంకుండ్రం దీపం వివాదం.. సీఎస్, డీజీపీలకు నోటీసులు

ఆదేశాల అమలుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

నేడు దీపత్తూన్ వద్ద కార్తీక దీపం వెలిగించాల్సిందే

కొండపై ఆలయం, దర్గా భద్రత సీఆర్‌పీఎఫ్‌కు అప్పగింత

పాలక మండలి సస్పెన్షన్.. 13 మందికి కోర్టు ధిక్కరణ నోటీసులు



న్యూఢిల్లీ, నవంబర్ 27 (సమయం న్యూస్) : తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం కార్తీక దీపం వివాదం కీలక మలుపు తిరిగింది. తమ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైన తమిళనాడు ప్రభుత్వ అధికారులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, మదురై జిల్లా కలెక్టర్‌తో పాటు ఆలయ ధర్మకర్తలకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు సీఎస్ వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. అంతేకాదు నవంబర్ 28 (శనివారం) కొండపై దీపత్తూన్ వద్ద కార్తీక దీపం వెలిగించాల్సిందేనని స్పష్టం చేసింది.

తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న ఆలయం, దర్గా భద్రతను కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్)కు అప్పగిస్తూ ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆలయ ధర్మకర్తల మండలిని సస్పెండ్ చేసి, ఆలయ నిర్వహణ పర్యవేక్షణకు విశ్రాంత న్యాయమూర్తులను రిసీవర్లుగా నియమించింది. కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా రాజకీయ పెద్దల సూచనల మేరకు అధికారులు వ్యవహరించారనే ఆరోపణలపైనా ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. దీపత్తూన్ వద్ద కార్తీక దీపం వెలిగించేందుకు మరోసారి అవకాశం కల్పిస్తూ, కొత్తగా నియమించిన రిసీవర్లు శనివారం ఈ కార్యక్రమం జరిగేలా చూడాలని ఆదేశించింది. ఆలయ అధికారులు, సంబంధిత యంత్రాంగం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని, ఉత్తర్వుల అమలుపై ఎలాంటి బేరసారాలకు తావులేదని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఆలయ ధర్మకర్తలు అనుమతి ఇవ్వకపోవడంతోనే దీపం వెలిగించలేకపోయామని మదురై జిల్లా కలెక్టర్ కోర్టుకు వివరించి క్షమాపణలు చెప్పారు. అయితే కలెక్టర్ వివరణ, క్షమాపణలతో సంతృప్తి చెందని సుప్రీంకోర్టు.. ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని, ధర్మకర్తలు అనుమతించలేదనే కారణంతో కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టడం కుదరదని స్పష్టం చేసింది.

నోటీసులు అందుకున్నది వీరే

డాక్టర్ ఎం. సాయికుమార్ ఉ తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ మహేశ్ అగర్వాలా ఉ తమిళనాడు డీజీపీ, దేవాదాయ శాఖ: వి. రాజారాం ఉ దేవాదాయ శాఖ కార్యదర్శి, టీజే వినయ్ ఉ దేవాదాయ శాఖ కమిషనర్, ఆర్. పొన్ స్వామినాథన్ ఉ మదురై దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్

‘పడిలేచిన న్యూజిలాండ్’..

రెండో టెస్టులో ముగిసిన తొలిరోజు ఆట



క్రైస్ట్‌చర్చ్, నవంబర్ 27 (సమయం న్యూస్): క్రైస్ట్‌చర్చ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య రెండో టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. తొలి రోజు పిచ్ బౌలర్లకు, బ్యాటర్లకు ఇద్దరికీ సమానంగా సహకరించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 85 ఓవర్లలో 246-5 స్కోర్‌తో నిలిచింది. క్రీజులో టామ్ బ్లండెల్ (53 పరుగులు), గ్లెన్ ఫిలిప్స్ (36 పరుగులు) ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ 2, అన్షుల్ కాంబోజ్, వాషింగ్టన్ సుందర్, గుర్నూర్ బ్రార్ తలో వికెట్ పడగొట్టారు. జస్ప్రీత్ బుమ్రాకు ఇవాళ ఒక్క వికెట్ కూడా దక్కలేదు. టాస్ నెగ్గిన టీమ్‌ఇండియా, కివీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఓపెనర్లు టామ్ లేథమ్ (59 పరుగులు), డేవన్ కాన్వే (31 పరుగులు) జట్టుకు మంచి ఆరంభమే ఇచ్చారు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 77 పరుగులు జోడించారు. కాన్వేను గుర్నూర్ ఔట్ చేశాడు. అయితే 110 పరుగుల వద్ద కివీస్ మూడు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ లేథమ్‌ను 42వ ఓవర్లో ఆకాశ్ దీప్ వెనక్కిపంపగా, తర్వాతి ఓవర్లో హెన్రీ నికోల్స్ (16 పరుగులు)ను అన్షుల్ పెవిలియన్‌కు చేర్చాడు. 44వ ఓవర్ చివరి బంతికి రచిన్ రవీంద్ర (0) డకౌట్ అయ్యాడు. అతడిని ఆకాశ్ దీప్ ఔట్ చేశాడు. దీంతో కివీస్ 110 పరుగుకు నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. దీన్ని బౌలర్లు అవకాశంగా మల్చుకోవాలని ప్రయత్నించగా, డారిల్ మిచెల్ (31 పరుగులు), టామ్ బ్లండెల్ క్రీజులో నిలదొక్కుకున్నారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 74 పరుగులు జోడించారు. అద్భుతమైన బంతితో మిచెల్‌ను సుందర్ ఔట్ చేయడంతో ఇవాళే ఆలౌట్ చేసే ఛాన్స్ ఉంటుందని అనిపించింది. కానీ ఈసారి ఫిలిప్స్ (36 పరుగులు) నిలబడిపోయాడు. అజేయంగా ఆరో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. దీంతో 246 పరుగుల వద్ద ఇవాల్టి ఆట ముగిసింది. పేసర్ సిరాజ్‌కు తొలి టెస్టు తుదిజట్టులో చోటు దక్కకపోవడం వివాదంగా మారిన నేపథ్యంలో రెండో మ్యాచ్‌లో జట్టు ఎలా ఉంటుందో అని ఆసక్తి నెలకొంది. మాజీల నుంచి కూడా డిమాండ్లు రావడంతో ఈ టెస్టులో తీసుకుంటారని అంతా భావించారు. కానీ సిరాజ్‌కు రెండో టెస్టులోనూ నిరాశే మిగిలింది. మరోసారి అతడు బెంచ్‌కు పరిమితమయ్యాడు.



ముంబయి చా రాజా

కెప్టెన్‌గా రోహిత్ శర్మ నియామకం

ముంబయి, నవంబర్ 27 (సమయం న్యూస్): 2027 ఐపీఎల్‌కు సంబంధించి ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ కీలక ప్రకటన చేసింది. వచ్చే సీజన్‌లో తమ జట్టు కెప్టెన్సీ బాధ్యతలను మళ్లీ రోహిత్ శర్మకే అప్పగిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రోహిత్ శర్మను కెప్టెన్‌గా నియమిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, రీసెంట్‌గానే ముంబయి ఫ్రాంచైజీ రోహిత్‌ను రూ.16 కోట్లకు రిటైన్ చేసుకుంది. మూడేళ్ల విరామం తర్వాత ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబయి ఇండియన్స్ జట్టుకు రోహిత్ తిరిగి సారథ్యం వహించనున్నారు. ఇటీవల హార్దిక్ పాండ్యాను పంజాబ్ కింగ్స్‌కు ట్రేడ్ చేయడంతో ఖాళీ అయిన కెప్టెన్సీ పగ్గాలను ఫ్రాంచైజీ తిరిగి తమ అత్యంత విజయవంతమైన నాయకుడి చేతికి అప్పగించింది. మరోవైపు జట్టు ప్రధాన కోచ్‌గా కీరన్ పొలార్డ్ నియమితులు కావడంతో రోహిత్, పొలార్డ్ జోడీ మళ్లీ ముంబయిని విజయపథంలో నడిపిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

వైభవ్ సొంత బ్రాండ్ క్రియేట్ చేసుకోవాలి

- క్రిస్ గేల్ ప్రశంసలు!

దోహా, నవంబర్ 27 (సమయం న్యూస్): యూఏఈపై భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆడిన తుఫాన్ ఇన్నింగ్స్ చూసి ‘యూనివర్స్ బాస్’ క్రిస్ గేల్ ఆశ్చర్యపోయాడు. ప్రస్తుతం ఇటాలియా టీ10 లీగ్‌లో ఆడుతున్న క్రిస్ గేల్, వైభవ్ ఆటతీరును కొనియాడాడు. వైభవ్ క్రికెట్ స్వరూపాన్నే మార్చేస్తాడని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. ‘మంగళవారం నా ఫోన్ ఏకధాటిగా మోగుతూనే ఉంది. ఏం జరిగిందా? అని చూస్తే, వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర డబుల్ సెంచరీ గురించి తెలిసింది. కేవలం 12 ఓవర్లలోనే ద్విశతకం పూర్తయినట్లు చూసి, మొదట అది టీ20 మ్యాచ్ అనుకున్నాను. కానీ అది వన్డే అని తెలిసి అవాక్కయ్యాను. ఈ కుర్రాడి ఆట చూస్తుంటే త్వరలోనే వన్డేల్లో ట్రిపుల్ సెంచరీ చేయడం ఖాయమనిపిస్తోంది. ఇతడు క్రికెట్ స్వరూపాన్నే మార్చేస్తాడు’ అని క్రిస్ గేల్ ప్రశంసించాడు. అదే విధంగా ప్రత్యర్థి యూఏఈ అయినంత మాత్రాన ఆ ఇన్నింగ్స్‌ను తక్కువ అంచనా వేయలేమని క్రిస్ గేల్ అన్నాడు. ఏ జట్టుపై అయినా ఆ స్థాయిలో విరుచుకుపడడం అంత సులభం కాదని ఆయన అభిప్రాయపడ్డాడు. వైభవ్ ప్రతిభ తగ్గకుండా మరిన్ని అవకాశాలు రావాలని, అతడిని ఎక్కువ మ్యాచ్‌ల్లో ఆడడం చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. తన నిక్‌నేమ్ ‘యూనివర్స్ బాస్’ తరహాలో వైభవ్‌ను ‘బేబీ బాస్’ అని పిలవడంపైనా క్రిస్ గేల్ స్పందించాడు. అతడిని ‘బేబీ బాస్’ అనడం సరికాదన్నారు. అంతకంటే పెద్ద పేరును వైభవ్ సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. అయితే ‘యూనివర్స్’ మాత్రం ఎప్పటికీ తనదేనంటూ చమత్కరించారు. గతంలో రోహిత్ శర్మకు ‘హిట్‌మ్యాన్’, ఏబీ డివిలియర్స్‌కు ‘మిస్టర్ 360’ ఎలాగో వైభవ్ కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును, సొంత బ్రాండ్‌ను సృష్టించుకుంటాడని తాను బలంగా నమ్ముతున్నానని క్రిస్ గేల్ అన్నాడు. కాగా, రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ టోర్నీలో మంగళవారం యూఏఈపై జరిగిన మ్యాచ్‌లో వైభవ్ మెరుపు ఇన్నింగ్స్‌తో విధ్వంసం సృష్టించాడు. 53 బంతుల్లోనే 204 పరుగులు బాది ఔరా అనిపించాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతడు అనేక రికార్డులు బ్రేక్ చేశాడు. మరోవైపు, వైభవ్ సూర్యవంశీని భారత జట్టు తరఫున రెగ్యులర్‌గా ఆడించాలని, వన్డేల్లోకి వీలైనంత తొందరగా తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. కొన్నాళ్లుగా వైభవ్ టీ20 జట్టులో చోటు దక్కించుకుంటున్నా, ఇప్పటివరకు అతడు ఆడింది 10 మ్యాచ్‌లే. ఈ విషయంపై తాజాగా టీమ్‌ఇండియా మాజీ చీఫ్ సెలక్టర్ క్రిస్ శ్రీకాంత్ స్పందించాడు. వైభవ్‌ను తీర్చిదిద్దుతున్నామని చెబుతూ ఛాన్స్‌లు మాత్రం ఇవ్వడంలేదని విమర్శించాడు. ‘టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ కొన్ని బలమైన నిర్ణయాలు తీసుకోవాలి. వైభవ్ బిహార్ జట్టుకు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. దులీప్ ట్రోఫీలో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి దులీప్ ట్రైటిల్‌ను సాధించాడు. వైభవ్ ఆ స్థాయికి ఎదిగినా, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం ఇవేవీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాడు. సూర్యవంశీని తీర్చిదిద్దుతున్నామని చెబుతూ జట్టు యాజమాన్యం ఒక ఆట ఆడుతోంది. వైభవ్‌కు అవకాశాలు ఇవ్వడం లేదు. మరోవైపు, ఈ కుర్రాడు తనదైన శైలిలో చెలరేగిపోతున్నాడు. ‘వైభవ్ ఎలా ఆడుతున్నాడో చూడు గౌతమ్. అలా ఎవరూ ఆడలేరు. బంతిని ఇలా కొట్టడం ఎప్పుడైనా చూశారా?’ వైభవ్ ఆడిన షాట్లు చూడండి. అతడు అన్ని వైపులా భారీ షాట్లతో విరుచుకుపడుతున్నాడు. ఇది మరో స్థాయి. క్రికెట్ పుస్తకాల్లో కూడా ఇలాంటి షాట్ల గురించి ప్రస్తావన లేదు. నేను ఇలాంటి షాట్లను ఎప్పుడూ చూడలేదు. ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ కూడా ఈ స్థాయిలో విధ్వంసం సృష్టించలేదు’ అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నాడు.



‘సిరాజ్ కన్నీళ్లు పెట్టుకున్నాడా?’ మురళీ కార్తీక్ కామెంట్స్



క్రైస్ట్‌చర్చ్, నవంబర్ 27 (సమయం న్యూస్): న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులోనూ మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. తొలి మ్యాచ్‌తో పోలిస్తే, ఈ టెస్టులో భారత్ తుదిజట్టులో ఒక మార్పు జరిగినప్పటికీ, సిరాజ్‌కు మాత్రం మరోసారి నిరాశ ఎదురైంది. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో టీమ్ మేనేజ్‌మెంట్ గుర్నూర్ బ్రార్‌ను జట్టులోకి తీసుకుంది. దీంతో సిరాజ్ వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో లైవ్ టీవీ కామెంటేటర్ మాజీ క్రికెటర్ మురళీ కార్తిక్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. జట్టులో చోటు దక్కకపోవడంతో సిరాజ్ ‘భావోద్వేగానికి లోనయ్యాడేమో?’ అని కార్తిక్ వ్యాఖ్యానించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ అనంతరం సిరాజ్ సన్‌గ్లాసెస్ ధరించి మైదానంలో నడుస్తూ కనిపించాడు. ఈ సమయంలో అతడి ముఖాన్ని గమనించిన మురళీ కార్తీక్, జట్టులో చోటు దక్కకపోవడం వల్ల సిరాజ్ భావోద్వేగానికి లోనయ్యాడేమోనని అన్నాడు. ‘సిరాజ్ ఏడుస్తున్నాడా?’ అని లైవ్ టెలికాస్ట్‌లో కార్తీక్ ప్యానెల్‌లోని మెంబర్లతో అన్నాడు. అయితే సిరాజ్ కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఎక్కడా కనిపించలేదు. కానీ మైదానంలో అతడి ఫేస్ చూస్తుంటే ఎమోషనల్ అయ్యాడేమోనని కార్తిక్ ఈ వ్యాఖ్యలు చేశాడు. “సాధారణంగానే సిరాజ్ భావోద్వేగపూరితమైన వ్యక్తి. ఇలాంటి నిర్ణయాలు అతనికి బాధ కలిగించవచ్చు. కొందరు ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించినప్పుడు వాళ్లు పెద్దగా పట్టించుకోరు. ఇంకొందరు ఎలాగైనా టీమ్‌లో రీ ఎంట్రీ ఇవ్వాలని తపిస్తుంటారు. అలాంటివాళ్లు గాయాలైనా, తలనొప్పిగా ఉన్నా, ఒళ్లు నొప్పులున్నా సరే తమ సర్వస్వాన్ని ధారపోసి ఆడతారు. సిరాజ్ కూడా అలాంటి బౌలరే అనిపిస్తుంది. ఎందుకంటే, కొన్నిసార్లు ఆటగాళ్లు తమ గాయాలను బయటకు చెప్పుకోకుండా దాస్తారు. వన్డే సిరీస్‌ల్లో కూడా సిరాజ్‌ను బెంచ్‌కే పరిమితం చేశారు. వెస్టిండీస్‌తో సిరీస్‌లోనూ, చివరి మ్యాచ్‌లో ఎట్టకేలకు అతడికి అవకాశం ఇచ్చారు. ఇలాంటివి ఒక ఆటగాడికి బాధ కలిగిస్తాయి. అతని గణాంకాలు కూడా గొప్పగా ఉన్నాయి. మరి ఎందుకు ఇలా చేస్తున్నారు. ఒకవేళ అతన్ని ఆడించకూడదనుకుంటే, జట్టులోకి తీసుకోవడం ఎందుకు?” అని కార్తిక్ అన్నాడు. 2020లో సిరాజ్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అయితే గడిచిన ఆరేళ్లలో ఏ సిరీస్‌కైనా సిరాజ్ ఎంపికైతే కనీసం ఒక మ్యాచ్‌లోనైనా బరిలో దిగాడు. అయితే తన కెరీర్‌లో మొట్టమొదటిసారి సిరీస్ మొత్తం బెంచ్‌కే పరిమితం అయ్యాడు. కొంతకాలంగా భారత టెస్టు జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న సిరాజ్‌కు, వరుసగా రెండు మ్యాచ్‌లలో అవకాశం దక్కని సందర్భాలు చాలా అరుదు. ప్రస్తుత వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2025- 2027)లో సిరాజ్ 11 మ్యాచ్‌ల్లో 43 వికెట్లు పడగొట్టాడు.

ఓవరాక్షన్ తగ్గించుకో..

హర్షిత్ రాణాపై నెటిజన్లు ఫైర్!

దోహా, నవంబర్ 27 (సమయం న్యూస్): ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నమెంట్‌లో భారత్ ‘ఏ’ జట్టు ప్రయాణం ముగిసింది. గురువారం దోహాలో జరిగిన సెమీ-ఫైనల్‌లో శ్రీలంక ‘ఏ’ చేతిలో ఎనిమిది వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన తిలక్ వర్మ సేన 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 317 పరుగుల భారీ స్కోర్ చేయగా... శ్రీలంక ‘ఏ’ కేవలం 41.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. లసిత్ క్రూస్‌పుల్లే (116), సినెత్ జయవర్ధనే (105) సూపర్ సెంచరీలతో శ్రీలంక ‘ఏ’ జట్టును ఫైనల్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. మరోవైపు టీమిండియా పేసర్ హర్షిత్ రాణాకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శ్రీలంక-ఎ జట్టుతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా ఏడు ఓవర్ల బౌలింగ్‌లో ఏకంగా 61 పరుగులు ఇచ్చి.. కేవలం ఒకే ఒక్క వికెట్ తీశాడు. అయితే, తన బౌలింగ్‌లో లంక బ్యాటర్ బంతిని బౌండరీకి తరలించగా.. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న షాబాజ్ అహ్మద్ బంతిని అందుకోవడంలో కాస్త ఆలస్యం చేశాడు. దీంతో తీవ్ర అసహనానికి లోనైన హర్షిత్.. షాబాజ్‌ను దూషించాడు. తొందరగా బంతి అందుకో అంటూ పరుష పదజాలం వాడాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో నెటిజన్లు హర్షిత్ రాణా ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ‘మరీ ఇంత ఆటిట్యూడ్ పనికి రాదని.. అంతర్జాతీయ స్థాయి ఆటగాడివి అయి ఉండి ఇంత ఓవరాక్షన్ అవసరమా?’ అంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. సాటి ఆటగాడిని తిట్టడం సరికాదని.. ఆటిట్యూడ్ తప్ప హర్షిత్ దగ్గర ఇంకేమీ లేదని విమర్శిస్తున్నారు. బీసీసీఐ ఈ విషయంలో జోక్యం చేసుకుని హర్షిత్‌ను మందలించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీ 2026లో హర్షిత్ రాణా నాలుగు మ్యాచ్‌లలో కలిపి ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా 26 ఓవర్ల బౌలింగ్‌లో ఏకంగా 217 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇక 2024లో భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన 24 ఏళ్ల హర్షిత్.. ఇప్పటి వరకు రెండు టెస్టుల్లో 4, 14 వన్డేల్లో 26, 14 టీ20 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు తీశాడు.





ఏఐ ఉద్యోగాలను లాగేసుకోలేదు..

మీరే అప్పగించారు!

ఆర్జీవీ సంచలన పోస్టు..!

హైదరాబాద్, నవంబర్ 27 (సమయం న్యూస్): కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల కోతపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ది ఏఐ ట్రూత్ బాంబ్' పేరుతో సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఏఐ ఉద్యోగాలను దోచుకోవడం లేదని, ఉద్యోగులే తమ పనిని రహస్యంగా ఏఐకి అప్పగించారని వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కోడింగ్ కోసం క్లాడ్‌ను, మార్కెటింగ్ ఉద్యోగులు ఆలోచనల కోసం చాట్‌జీపీటీని, డిజైనర్లు మిడ్‌జర్నీని ఉపయోగిస్తూ ఆ పనిని తామే చేసినట్లు చూపిస్తున్నారని వర్మ పేర్కొన్నారు. సమాచార విశ్లేషణ నుంచి వినియోగదారులకు సమాధానాలు ఇవ్వడం వరకు అనేక పనులను ఉద్యోగులు ఏఐతో చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల పనితీరులో వచ్చిన మార్పులను గుర్తించేందుకు సంస్థలకు గూఢచారులు అవసరం లేదని, ఆర్థిక గణాంకాలే వాస్తవాలను వెల్లడిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఏఐతో ఉత్పాదకత పెరగడంతో పాటు పనులు వేగంగా పూర్తవుతున్నాయని వర్మ పేర్కొన్నారు. కృత్రిమ మేధకు విశ్రాంతి అవసరం లేదని, అనారోగ్య సమస్యలు, వేతనాల పెంపు డిమాండ్లు ఉండవని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో సంస్థలు ఉద్యోగాల కోత ప్రకటించినప్పుడు సాంకేతికతను నిందించడం విడ్డూరమని అన్నారు. ఏఐ వినియోగాన్ని రహస్యంగా ఉంచడంలో భవిష్యత్తు లేదని, దానిని బహిరంగంగా, సమర్థంగా ఉపయోగించుకోవడంలోనే ఉందని ఉద్యోగులకు సూచించారు. భవిష్యత్తులో ఏఐని ఉపయోగించే వ్యక్తులే దానిని ఉపయోగించని వారి స్థానాలను భర్తీ చేస్తారని అభిప్రాయపడ్డారు. వర్మ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మీకు యాక్టింగ్ వస్తే.. 'ఆర్సీ17'లో ఛాన్స్

చిత్ర బృందం బంపర్ ఆఫర్

హైదరాబాద్, నవంబర్ 27 (సమయం న్యూస్): మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, మాస్టర్ స్టోరీటెల్లర్ సుకుమార్ కాంబినేషన్‌లో రాబోతోన్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'ఆర్సీ17'. ఇండస్ట్రీ హిట్ 'రంగస్థలం' తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న రెండో సినిమా (చ=జ2మాబఎనెబ) కావడంతో దీనిపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ భారీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు ఇటీవలే ఘనంగా జరిగాయి. తాజాగా నటనపై ఆసక్తి ఉన్న ఔత్సాహికులకు చిత్ర బృందం ఒక అద్భుతమైన బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ సినిమా కోసం వివిధ వయసుల నటీనటుల కోసం అన్వేషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా క్యాస్టింగ్ కాల్ పోస్టర్‌ను విడుదల చేసింది. "కొత్త ప్రపంచం.. కొత్త కథ.. బహుశా మీ కోసమే ఓ పాత్ర ఎదురుచూస్తుందేమో" అంటూ మేకర్స్ ఈ ఆడిషన్స్‌కు ఆహ్వానం పలికారు. 16 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు వయసున్న స్త్రీ, పురుషులు ఈ సినిమాలో నటించడానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలుపుతూ ఓ ప్రకటనను మేకర్స్ విడుదల చేశారు. యాక్టింగ్ టాలెంట్ ఉండి, రామ్ చరణ్ - సుకుమార్ సినిమాలో నటించాలని ఆశపడే వారు తమ పోర్ట్‌ఫోలియో, ఆడిషన్ వివరాలను ఈమెయిల్ ఐడీ: src17casting@gmail.com, వాట్సాప్ నంబర్: 9110564651కు పంపవచ్చు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే వివరాలు పంపాలని సూచించారు. వాట్సాప్ నంబర్‌కు కేవలం టెక్ట్ మెసేజ్‌లు మాత్రమే పంపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ కాల్స్ చేయకూడదని, అలాగే ఆడిషన్స్ కోసం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ పంపకూడదని చిత్ర బృందం స్పష్టమైన నిబంధనలు విధించింది.



ఇటీవలే పూజా కార్యక్రమాలతో మొదలైన 'ఆర్సీ17' క్యాస్టింగ్ ప్రక్రియను డిసెంబర్ నాటికి పూర్తి చేసి, వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సుకుమార్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇంతటి భారీ పాన్-ఇండియా చిత్రంలో నటించే సువర్ణావకాశం రావడంతో.. ఆసక్తిగల నటీనటుల నుంచి భారీ స్పందన లభిస్తోన్నట్లుగా తెలుస్తోంది. మరెందుకు ఆలస్యం.. మీకు నటన తెలిసి ఉంటే.. మీరూ అప్లయ్ చేసుకోండి.

డైరెక్టర్ నన్ను చంపేస్తారు!

యువ సామ్రాట్ నాగచైతన్య, మీనాక్షి చౌదరి జంటగా నటిస్తున్న మైథికల్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'వృషకర్మ' విడుదలకు ముందే భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం కథపై ఇప్పటికే సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాకు పార్ట్-2 ఉండేలా ఓపెన్ ఎండింగ్ ఉంటుందా అనే ప్రశ్నపై తాజాగా హీరోయిన్ మీనాక్షి చౌదరి తనదైన శైలిలో చమత్కారంగా స్పందించారు. కథలోని కీలక మలుపులను ఇప్పుడే బయటపెట్టలేనని చెబుతూ.. "ఈ విషయంపై నేను ఎక్కువగా మాట్లాడితే డైరెక్టర్ నన్ను చంపేస్తారు" అంటూ ఆమె నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఆ సస్పెన్స్ అంతా డిసెంబర్ 4న థియేటర్లలోనే వీడుతుందని ఆమె ఆసక్తికర హింట్ ఇచ్చారు. మరోవైపు, ఈ చిత్రంలో తన పాత్రకు తాను సొంతంగా డబ్బింగ్ చెప్పుకోలేదని మీనాక్షి వెల్లడించారు. గతంలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు తన గొంతునే వినిపించినప్పటికీ, 'వృషకర్మ' కోసం మాత్రం డబ్బింగ్ ఆర్టిస్ట్ వాయిస్‌ను వాడినట్లు తెలిపారు. భవిష్యత్తులో రాబోయే ప్రాజెక్టులలోనైనా సొంతంగా డబ్బింగ్ చెప్పుకునే అవకాశం వస్తుందని ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కథ, స్క్రీన్‌ప్లే అందించిన ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా నిర్మించారు. ఇందులో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడిగా నటించగా, జయరామ్, సత్య, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రాగుల్ ధరుమన్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయి.



రుహానీకి పెళ్లి కళ..

అల్లు అరవింద్ ఆశీస్సులు ఫలించేనా?

హైదరాబాద్, నవంబర్ 27 (సమయం న్యూస్): టాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ పెళ్లి ఆశీస్సుల సెంటిమెంట్ మరోసారి తెరపైకి వచ్చింది. ఆయన ఆశీర్వదించిన కథానాయికలకు తెలుగు అబ్బాయిలతో వివాహాలు జరుగుతాయనే సరదా చర్చ సినీ వర్గాల్లో కొనసాగుతోంది. తాజాగా ఈ జాబితాలోకి కథానాయిక రుహానీ శర్మ చేరారు. 'ఆకాశంలో ఒక తార' చిత్ర విజయోత్సవ వేడుకలో అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుతం ఎవరినైనా ప్రేమిస్తున్నావా? అని రుహానీని అడిగానని, ఆమె లేదని సమాధానమిచ్చినట్లు అల్లు అరవింద్ తెలిపారు. త్వరలోనే పెళ్లి జరుగుతుందని, అది కూడా హైదరాబాద్ అబ్బాయితోనే జరుగుతుందని ఆశీర్వదించినట్లు సరదాగా వెల్లడించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలో లావణ్య త్రిపాఠిని అల్లు అరవింద్ ఇదే తరహాలో ఆశీర్వదించగా, ఆమె వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకుని మెగా కుటుంబంలోకి కోడలిగా అడుగుపెట్టారు. 'భీష్మ' చిత్ర వేడుకలో రష్మిక మందన్నను కూడా ఆయన ఆశీర్వదించారు. ఇటీవల మృణాల్ ఠాకూర్‌కు సైతం పెళ్లి ఆశీస్సులు అందించడంతో అభిమానుల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పుడు రుహానీ శర్మ విషయంలోనూ అల్లు అరవింద్ సెంటిమెంట్ ఫలిస్తుందా? అంటూ అభిమానులు సరదాగా చర్చించుకుంటున్నారు.



మనసును హత్తుకునే 'నాన్న కుట్టి'





వైవిధ్యమైన కథలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన తమిళ కథానాయకుడు విజయ్ ఆంటోనీ ఈసారి తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో తెరకెక్కిన 'నాన్న కుట్టి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. తమిళంలో గతవారమే విడుదలైన ఈ చిత్రం తాజాగా తెలుగులో విడుదలైంది. ఉత్కంఠభరిత కథలతో అలరించే విజయ్ ఆంటోనీ ఈసారి భావోద్వేగాలతో ప్రేక్షకులను ఎంతవరకు మెప్పించారో చూద్దాం. విశాఖపట్నానికి చెందిన సూర్య (విజయ్ ఆంటోనీ) తన పసిపాప దియా (బేబీ లితన్య)తో కలిసి ఊటీకి వెళ్లి స్థిరపడతాడు. తల్లి రేవతి చనిపోయిందని చెప్పి దియాను అల్లారుముద్దుగా పెంచుతుంటాడు. దియా చదువుతున్న పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసే అనిత (ప్రీతి అస్రానీ) సూర్య మంచితనాన్ని చూసి ప్రేమిస్తుంది. అయితే ఆమె ప్రేమను సూర్య సున్నితంగా తిరస్కరిస్తాడు. చనిపోయిందని చెప్పిన రేవతి ఓ రోజు అనితకు కనిపించడంతో కథ మలుపు తిరుగుతుంది. అదే సమయంలో దియా అరుదైన వ్యాధి బారిన పడుతుంది. ఆమె ప్రాణాలను కాపాడేందుకు కన్న తల్లిదండ్రులకు జన్మించిన మరో బిడ్డ మూలకణాలు అవసరమని వైద్యులు చెబుతారు. ఈ క్రమంలో దియా తన కన్నకూతురు కాదనే నిజాన్ని సూర్య బయటపెడతాడు. ఇంతకీ దియా ఎవరి బిడ్డ? ఆమెను సూర్య ఎందుకు పెంచుతున్నాడు? పాప ప్రాణాలను కాపాడేందుకు ఎలాంటి పోరాటం చేశాడన్నదే మిగతా కథ. దర్శకుడు ము. మారన్ ఎంచుకున్న కథాంశం హృదయాన్ని హత్తుకుంటుంది. తండ్రీకూతుళ్ల మధ్య అనుబంధం, ఊటీ అందాలతో ప్రథమార్ధం ఆహ్లాదకరంగా సాగుతుంది. విరామానికి ముందు వచ్చే మలుపు ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతుంది. అయితే ద్వితీయార్ధంలో కథనం నెమ్మదించడం, వైద్యపరమైన అంశాలకు సంబంధించిన సన్నివేశాల్లో సాగదీత ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తాయి. పతాక సన్నివేశాల్లోని భావోద్వేగాలు మాత్రం కంటతడి పెట్టిస్తాయి. వాణిజ్య హంగుల జోలికి వెళ్లకుండా కథను నిజాయతీగా చెప్పేందుకు దర్శకుడు ప్రయత్నించారు. సూర్య పాత్రలో విజయ్ ఆంటోనీ సహజమైన నటనతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా భావోద్వేగ సన్నివేశాల్లో తన నటనతో మెప్పించారు. బేబీ లితన్య అమాయకమైన నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రీతి అస్రానీ తన పాత్ర పరిధి మేరకు చక్కగా నటించారు. మిగిలిన నటీనటులు తమ పాత్రలకు న్యాయం చేశారు. విజయ్ ఆంటోనీ నేపథ్య సంగీతం భావోద్వేగాలకు మరింత బలాన్నిచ్చింది. రాజీవ్ రాజేంద్రన్ ఛాయాగ్రహణం ఆకట్టుకుంది. ద్వితీయార్ధంలో కొన్ని సన్నివేశాలను కుదించి ఉంటే చిత్రం మరింత మెరుగ్గా ఉండేది. నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి. మొత్తంగా 'నాన్న కుట్టి' రక్తసంబంధానికి మించిన ప్రేమను ఆవిష్కరించే భావోద్వేగభరిత చిత్రం. నెమ్మదించిన కథనం, సాగదీత సన్నివేశాలు మినహాయిస్తే విజయ్ ఆంటోనీ, బేబీ లితన్య నటన, హృదయాన్ని కదిలించే పతాక సన్నివేశాలు ప్రేక్షకులను మెప్పిస్తాయి. కుటుంబ అనుబంధాలు, భావోద్వేగభరిత కథలను ఇష్టపడేవారికి ఈ చిత్రం నచ్చుతుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at NUTAN OFFSET PRINTERS, R.S.NO. 434, PLOT NO 16,17, AUTO NAGAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520007. Ediotr: **MOHAMMED MURTHUZA,** PRGI No:APTEL/26/A3949, www.samayam.net Mobile No. **7036644111, 9490140565**